# కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 18, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



8లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 35



# రోడ్ల పైనే అక్రమ నిర్మాణాలు

పుట్టగోడుగుల్ల అపార్ట్ మెంట్ నిర్మాణాలు

పాత భవనాలు కొనుగోలు అనుమతులు లేకుండానే దాని పైనే నిర్మాణాలు

అనుమతులు రాకముందే నిర్మాణాలు ప్రారంభం

రెండు అంతస్తుల పర్మిషన్ నాలుగు అంతస్తుల నిర్మాణాలు

పట్టించుకోని అధికారులు



2 లో..

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** నూతన అపార్ట్ మెంట్లు, భవనాల నిర్మాణాలు విషయంలో ప్రభుత్వం కఠిన నిబంధనలు పెట్టినప్పటికీ అధికారుల అలసత్వంతో ఇష్ట రాజ్యంగా భవనాలు, అపార్ట్‌మెంట్ల నిర్మణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలతో పాటు, పాత భవనాలు కొనుగోలు చేసి వాటి పైనే ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే అంతస్తుల నిర్మాణాలు చేపట్టడం, అపార్ట్ మెంట్లు అనుమతులు రాక ముందే పనులు ప్రారంభించడం, ఒక వేళ అనుమతులు వచ్చినా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం జగిత్యాల జిల్లాలో దళారుల ప్రమేయం ఎక్కువగా ఉండడంతో సంబంధిత అధికారులు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల, ధర్మపురి, రాయికల్ 5 మున్సిపాల్టిలు ఉన్నాయి. కాగా నూతనంగా జిల్లా ఏర్పాటు కాగా అప్పటి నుండి అన్ని రంగాలలో జగిత్యాల జిల్లా అభివృద్ధి చెందుతుంది.



2 లో..

## గిరిజనుల ఆకాంక్షను ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సిఎం కేసీఆర్‌దే..

తెలంగాణలోని 3416 తండాలను, గూడేలను గ్రామపంచాయతీలను చేశాం

నూతన గ్రామపంచాయతీలలో ఒక్కో గ్రామ పంచాయతీ భవనాన్ని రూ.20 లక్షలతో నిర్మిస్తున్నాం

సిరిసిల్ల పట్టణంలో రెండెకరాల స్థలంలో రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా గిరిజన భవనానికి భూమిపూజ కార్యక్రమం

త్వరలో మీ ఊళ్లలోకే వచ్చి పోడు భూములకు పట్టాలు పంపిణీ చేస్తాం

ఇండ్లులేని పేదలందరికీ గృహలక్ష్మి పథకం కింద ఇళ్లను మంజూరు చేస్తాం

మంత్రి కే తారక రామారావు

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** స్వయం పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర మంత్రి కేటీఆర్ అన్నారు.

2లో...

## కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగాల కరువు

సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క



2 లో..

**పాలకుర్తి, ప్రభాతవార్త:** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగాలు కరువయ్యాయని సిఎల్‌పి లీడర్ భట్టి విక్రమార్క అన్నారు. పాలకుర్తి మండలం పుట్నూర్‌లో సోమవారం రాత్రి తన పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో పాల్గొన్నారు. పుట్నూర్ చౌరస్తాలో ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగుల ఆశలు అడియాశలు అయ్యాయని, నిధులు, నియామకాల పేరుతో వచ్చిన తెలంగాణ నేడు అభివృద్ధికి అవరోధంగా మారిందని అన్నారు.

## రబీ వరి ధాన్యం కొనుగోలుకు 353 కేంద్రాలు ఏర్పాటు

2లో...

జిల్లాలో 4,52,885 మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత

కలెక్టర్ ఆర్.వి కర్ణన్



# రోడ్ల పైనే అక్రమ నిర్మానాలు

మొదటి పేజీ తురువాయి..

జగిత్యాల జిల్లాలో నీటి వసతి ఎక్కువగా ఉండడంచేత వ్యవసాయం రంగం ఎంతగానో అభివృద్ధిచెందుతుంది. అంతేకాకుండా ఈ ప్రాంతం నుండి గల్ఫ్, ఈతర, తదితర విదేశాలకు ఎక్కువగా వెల్లుతుంటారు. అనేక మంది ఉద్యోగ రిత్య అమెరిక, లండన్, సింగాపూర్, అష్ట్రేలియా, తదితర దేశాలకు వెల్లి అదిక వేతనాలు ఉండంతో వారి సంత జిల్లాలో వ్యవసాయ భూములు, నూతన భవణాలు నిర్మాణాలు చేపట్టబంతో పాటు అపార్ట్ మెంట్లు కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం అభివృద్దిలో కొంత ముందంజలో ఉన్నదని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో జగిత్యాల,కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్, ప్రాంతాలలో అపార్ట్‌మెంట్లు, నూతన భవణాలు నిర్మానాలు ఎక్కువ మొత్తంలో చేపడుతున్నారు. అంతే కాకుండా ధర్మపురి, రాయికల్ ప్రాంతాలలో నూతన భవణాలు నిర్మానాలు ఎక్కువగానే చేపడుతున్నారు.కాగా అయా ప్రాంతాలలో అపార్ట్‌మెంట్ల నిర్మాలు చేపడుతుండగా అందులో కోన్ని అపార్ట్ మెంట్లు అనుమతులకై వరంగల్, హైద్రాబాద్‌లలో ధరఖాస్తులు చేసి అనుమతులు రాక ముందే నిర్మాణ పనులు ప్రారంబిస్తున్నారు. అంతే కాకుండా కోన్ని ప్రాంతాలలో అపార్ట్ మెంట్ల, భవణాలు అనుమతులు పోంది ఆ అనుమతి పత్రాలలో ఒక రకం అనుమతులు ఉంటే, వీరు చేపట్టే నిర్మానాలు మరో రంకంగా ఉంటున్నాయి. ఫిర్యాదులు చేసినప్పటికి అధికారలు ఏలాంటి చర్యలు తీసుకుంటలేరని పలువురు అరోపిస్తున్నారు. అంతే కాకుండా షేట్ బ్యాంక్ వెల్లకుండానే నిర్మణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకున్నా కమర్షిల్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపడుతున్నారు. నూతన నిర్మాణాలుచేపడితే సేట్ బ్యాక్ వేల్లాల్సి వస్తుందని జిల్లాలో కొన్ని ప్రాంతాలలో పాత గోడలు కూల్చకుండానే లోపలి సైడ్ అ పాత గోడ పక్కనే కొత్త గా భవణా నిర్మణాలు అనేక ప్రాంతాలలో చేపడుతున్నట్లు సమాచారం. అంతే కాకుండా పాథ భవణాలు కోనుగోలు చేస్తున్నారు వాటి గోడలు తీసి వేసి ఎలంటి అనుమతులు లేకుండానే పాత భనణం పైననే మూడు , నాలుగు, ఐదు అంతస్తుల తో పాటు దాని పై పెంటౌజ్ నిర్మాణాలు చేపడుతున్నట్లు సమాచారం. కాని అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అంతేకుండా జగిత్యాలలోని కృష్ణనగర్, అరవింద్‌నగర్, విద్యానగర్, అశోక్ నగర్, బైపాస్ రోడ్డు, టవర్‌సర్కిల్, పురాణిపేట్, కిలాగడ్డ,కిలగడ్డ, దరూర్ క్యాంప్, జంబిగద్దే తదితర ప్రాంతాలతో పాటు, మెట్‌పల్లి, కోరుట్ల, ధర్మపురి, రాయికల్ ప్రాంతాలలో భవణ, అపార్ట్‌మెంట్ నిర్మానాలు నిబందనలకు విరుద్దంగా నిర్మిస్తున్నట్లు పలువురు అరోపిస్తున్నారు. ఈ నిర్మానాల విశయమై ఎవరైన ఫిర్యాదులు చేస్తే అధికారులు పైరేవి లేని వాటిని సామాన్యులవి కూల్చి, నాయకులవి, పైరెవి ఉన్న వాటిని కూల్చడం లేదని అనేక మంది అరోపిస్తున్నారు. ఇట్టి నిర్మణాలను ధళారులు, అయా వార్డుల కొందరు కౌన్సిలర్స్ ప్రమేయంతోనే ఈ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నాట్లు సమాచారం. కొన్ని ప్రాంతాలలో అధికారులు వెల్లి విచారణ చేపట్టగా ప్రజాప్రతినిధుల ఫోన్



కాల్స్ రాగానే వెనుదిరిగి వెల్లాల్సి వస్తుందని సంభందిత అధికారులు భాహటంగానే చేప్పుతున్నారు. దీంతో సేట్ బ్యాక్ లేకుండా నిర్మిస్తున్నా నిర్మానాలతో రోడ్ల ఇరుక ఉండి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో భవణనిర్మానాలు అనుమతులు రెండు అంతస్తులని తీసుకోని నాలుగు అంతస్తు నిర్మాణాలు చేపట్టడంతో మున్సిపల్ అదాయానికి ఎంతగానో గండి పడుతుంది. ఈ అక్రమ నిర్మణాలు చేపడుతున్నభవనాల యజమానులు దళారుల అధ్వర్యంలో అధికారులకు డబ్బులు ముట్టచెప్పడంతోనే సెట్ బ్యాక్ లెకుండా, అనుమతులు లేని భవనాలు నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు సెట్ బ్యాక్ , అనుమతులు లెకుండా, పాత భవణాలు పైన కొత్తగా నిర్మాణలు జరుగకుండా, అపార్ట్‌మెంట్లు, భవణ నిర్మణాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, వరంగల్, హైద్రాబాద్‌లలో సంభందిత అధికారుల అనుమతులు లెకుండా నిర్మిస్తున్న నిర్మాణాలపై చట్టపరమై చర్యలు తీసుకోని, ప్రభుత్వ నిబందనల ప్రకారం నిర్మాణాలు చేపట్టే విదంగా సభందిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

### అనుమతులు లేక నిర్మిస్తే నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం.. సేట్ బ్యాక్ లేక నిర్మిస్తే టాస్క్ పోర్స్ టీంతో తొలగిస్తాం

### బోనగిరి నరేష్ , జగిత్యాల మున్సిపల్ కమీషనర్




జగిత్యాల జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా నిర్మానాలు చేపడితే నోటీసులు ఇచ్చి వారిపై చర్యలు తీసుకుంటామని అలాగే సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపడితే నోటిసులు ఇచ్చ జిల్లా టాస్క్ పోర్స్ టీంతో అ భవనాలను కూల్చి వేస్తామని అన్నారు. నూతన నిర్మాణాలు చేపట్టే ప్రతి ఒక్కరు ప్రభుత్వనిబందనలకు వ్యతి రేకంగా నిర్మాణాలు చేపట్ట వద్దని పేర్కోన్నారు.

# గిరిజనుల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

మొదటి పేజీ తురువాయి..

“మావ నాటే మావ రాజ్” – మా తండాలో మా రాజ్యం అనే ఆదివాసీ గిరిజనుల దశాబ్దాల ఆకాంక్షను సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. సోమవారం ఎల్లారెడ్డిపేట మండలం దూమాల గ్రామంలో బీరప్ప ఉత్సవాల్లో మంత్రి కేటిఆర్ పాల్గోని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాజన్నపేట గ్రామంలో రూ.33 లక్షలతో మన ఊరు మన బడి కార్యక్రమం కింద స్కూల్‌లలో అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అదే గ్రామంలో రూ.37 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకుముందు కిష్టునాయక్ తండాలలో కొద్దిసేపు ఆగిన మంత్రి కేటిఆర్.. మహిళల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాకూరుపల్లి తండా గ్రామపంచాయతీ భవనం, తర్వాత రాచర్ల తిమ్మాపూర్‌లో వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాజన్నపేట, బాకురుపల్లి తండా గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణలో 3,416 తండాలను గ్రామపంచాయతీలుగా చేసి 31 వేల మంది గిరిజనులను ప్రజాప్రతినిధులుగా చేసి పరిపాలనలో సీఎం కేసీఆర్ భాగస్వామ్యం చేశారన్నారు. నూతన గ్రామపంచాయతీలలో ఒక్కో గ్రామపంచాయతీ భవనాన్ని రూ.20 లక్షలతో నిర్మిస్తున్నామని తెలిపారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఆరు శాతం ఉన్న గిరిజనుల రిజర్వేషన్‌ను స్వరాష్ట్రంలో 10 శాతం పెంచామని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని పోడు భూములు, లావని భూములకు సంబంధించి విస్తృత అధ్యయనం చేసి అర్హులందరికీ పట్టాలను అందజేస్తామన్నారు. త్వరలోనే రాజన్న సిరిసిల్ల జిల్లాలో క్షేత్ర స్థాయికి వచ్చి పోడు భూములకు పట్టాలిచ్చే కార క్రమాలు చపడతామన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రెండెకరాలలో గిరిజన భవన్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్‌ను ఆహ్వానిస్తామని తెలిపారు. ఇండ్లులేని నిరుపేద కుటుంబాలు అందరికీ ప్రాధాన్యత క్రమంలో గృహలక్ష్మి పథకం కింద ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. సమైక్య రాష్ట్రంలో కరెంటు ఉంటే వార్త అని స్వరాష్ట్రంలో కరెంటు పోతే వార్త అయిందన్నారు. రైతుభీమా కార్యక్రమం తెలంగాణ మినహా ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. రైతు చనిపోతే భీమా ఇచ్చే ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఒక లక్ష మంది రైతు కుటుంబాలకు 5 వేల కోట్ల రూపాయలకు పైగా భీమా పరిహారం అందజేశామన్నారు. ఎవరు అడగకుండా బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమేనని ఆయన పునరుద్ఘాటించారు. ఇవి ఆల్కటి పనులే అయితే ఇప్పటి వరకు 68 ఏళ్లలో అప్పటి ప్రభుత్వాలు ఎందుకు చేయలేదని మంత్రి ప్రశ్నించారు. మనసున్న నాయకుడు సీఎం కేసీఆర్ కాబట్టే ఇన్ని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నారని తెలిపారు. రాజన్నపేట, బాకూరుపల్లి తండా గ్రామపంచాయతీలలో మురుగు కాలువల నిర్మాణం చేపడతామన్నారు. రాజన్నపేట గ్రామంలో కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలకు 90 కుట్టు మిషన్లను వారం రోజుల్లోగా అందజేస్తామని మంత్రి తెలిపారు. 2014 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఒక్క రాజన్నపేట గ్రామంలోనే 20 కోట్ల 38 లక్షల రూపాయల అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేశామన్నారు. దేశంలో ఉన్న ఆదర్శ గ్రామాల్లో ఎక్కువ గ్రామాలు తెలంగాణ రాష్ట్రంలోనివేనని మంత్రి పునుద్ఘాటించారు. అభివృద్ధి సంక్షేమంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దూసుకుపోతుందన్న మంత్రి కేటిఇఆర్ అర్హులై ఉండి ప్రభుత్వ పథకం అందని వారు ఎవరైనా ఉంటే అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఆర్టీవో శ్రీనివాసరావు, ఎల్లారెడ్డిపేట మండల ఎంపీపీ, జడ్పీటీసీ గ్రామపంచాయతీ సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రబీ వరి ధాన్యం కొనుగోలుకు

# 353 కేంద్రాలు ఏర్పాటు

మొదటి పేజీ తురువాయి..



**కరీంనగర్ ప్రభాతవార్త:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2022-23 రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలుకు పగడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2022-23 రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లను చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుని వచ్చే రైతుల కొరకు షామియానా, మంచినీరు, కూర్చీలను ఏర్పాటు చేయాలని, ధాన్యాన్ని ఎఫ్ఎక్యూ ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు వెంటనే పూర్తిచేయాలన్నారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన నాటి నుండి మిల్లులకు తరలించే వరకు పగడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని, త్రాగునీరు, షామియానా, కుర్చీలు ఏర్పాటు చేయాలని, ధాన్యం కొలువలు సంబంధించిన వివరాలను ట్యాబ్‌లో ఎంట్రి ఏ రోజు కారోజు పూర్తిచేయాలని ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఏవైన సంఘటనలు సంబంవించి నట్లయితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలింపులా లారీల కొరత ఏర్పడకుండా చూడాలని, లారీలు సరిపోనట్లయితే డిసిఎం, ట్రాక్టర్లను వినియోగించాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడిక్లినర్లు, తేమ శాతం కొలుచు మిషన్‌లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మిల్లర్లు ఎఫ్ఎక్యూ ప్రమాణాల విషయంలో ఇబ్బందులు సృష్టించరాదని, కేంద్రాల నుండి వచ్చే ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ జీవీ శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ.. జిల్లాలో గత రబీ సీజన్‌లో 3,02,668 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వచ్చింది కానీ రబీ సీజన్‌లో 4,52,885 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేయడం జరిగిందని దానికి అనుగుణంగా జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు 353 కొనుగోలు కేంద్రాలను ఇందులో ఐకేపీ 65 లక్షల గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయన్నారు. లక్ష గన్ని సంచులు రైస్ మిల్లుల నుండి, 5 లక్షల గన్ని సంచులు చౌక ధరల దుకాణముల నుండి సేకరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, మార్కెటింగ్ అధికారి పద్మావతి, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీమాల, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింగరావు, జనరల్ సెక్రటరీ కరుణకర్, వివిధ శాఖల అధికారులు, లారీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో

# ఉద్యోగాలు కరువు

మొదటి పేజీ తురువాయి..

రామగుండం పారిశ్రామిక ప్రాంతం ఎన్నో పరిశ్రమలకు పుట్టినిల్లని, అలాంటి ఈ ప్రాంతంలోనే నేడు నిరుద్యోగ సమస్య తాండవిస్తుందని ఆయన ఆరోపించారు. సింగరేణి, ఎన్టీపీసీ, ఎఫ్‌సిఐ, జెన్‌కో వంటి ఎన్నో పరిశ్రమలు ఉన్నప్పటికీ ఈ ప్రాంతపు నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కాంగ్రెస్ హయాంలో నిర్మించుకున్నప్పటికీ కెసిఆర్ అనాలోచిత నిర్ణయాల వల్ల ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందడం లేదని బట్టి ఆరోపించారు. ఈ దుర్మార్గమైన పాలనకు ముగింపు పలకాలని, ప్రజలందరూ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటువేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఈ ప్రాంత ప్రజల ఆశయాలు పూర్తవుతాయని, రామగుండం నియోజక వర్గానికి గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ పేరుతో ఈ ప్రాంతంలో జరిగిన అన్యాయం అందరికి సుపరిచితమేనని ఆయన అన్నారు. అంతకు ముందు ఈ సమావేశంలో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కూడా ప్రసంగించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో బట్టి పాదయాత్ర పాలకుర్తి మండలంలో విజయవంతం అయ్యింది. పుట్యూర్ పీపుల్స్ మార్చ్‌కు మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూర సమ్మయ్య, పాత రవీందర్, తలారి శంకర్, వేల్పుల రాజ్‌కుమార్, శ్రీపతి శంకరయ్యతోపాటు పలువురు కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ద్విచక్ర వాహనమును ఢీకొన్న కారు

## బాలుడు మృతి,ప్రభుత్వ ఉపాధ్యాయునికి తీవ్ర గాయాలు



కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపి ద్విచక్ర విహనమును ఢీకొట్టి బాలుని మృతికి కారకుడయ్యాడు. ఈ సంఘటనలో ప్రభుత్వ ఉపాధ్యాయునికి తన చిన్న కుమారునికి తీవ్ర గాయాలైరామి, బాధితుడు చెప్పిన వివరాల ప్రకారం ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామానికి చెందిన ఆరపల్లి శ్రీనివాస్ మండంలోని తెనుగు పల్లె ప్రాథమిక పాఠశాలలో ప్రధానో పాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. కాల్వ శ్రీరాంపూర్‌లో నివాసం ఉంటూ తన ఇద్దరి కుమారులను మనోక్షిత రెండవ తరగతి సాయి కృష్ణ ఒకటవ తరగతి తాను చెప్పే ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నాడు. తన ద్విచక్ర వాహనం పైనే ప్రతిరోజు తీసుకపోయి తన కుమారులను తీసుకువస్తుంటాడు. సోమవారం తెనుగు పల్లె పాఠశాలలో విధులు ముగించుకొని తన ఇద్దరి కొడుకులను ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని కాల్వశ్రీరాంపూర్‌కు వస్తుండగా మార్గమధ్యలో గంగారం శివారులో రహదారిపై మంచిర్యాల వైపు వెళ్తున్న టిఎస్19టిఎ3697 నంబర్ గల కారు డ్రైవర్ కార్ అప్రమత్తంగా నడపడం వలన ప్రమాదశాత్తు ద్విచక్ర వాహనమును ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ముందు కూర్చున్న శ్రీనివాస్ పెద్ద కుమారుడు ఆరపెల్లి మనోక్షిత్ 7 ద్విచక్ర వాహనం పైనుంచి ఎగిరిపడి రోడ్డు అవతల వ్యవసాయ భూమిలో ఎగిరిపడి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి ఎందాడు. ద్విచక్ర వాహనం నడుపుతున్న శ్రీనివాసు, అతని చిన్న కుమారు సాయి కృష్ణకు తీవ్ర గాయాలు కాగా కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతి చెందిన మనోక్షిత్ తెలుగు పల్లెలో ప్రభుత్వ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్నాడు. ఇదిలా ఉండగా ఉపాధ్యాయుడు శ్రీనివాసు మామ రవి గత వారం రోజుల క్రితం తన అత్త గ్రామమైన భీమదేవరపల్లి నర్సింగాపూర్ లోనే ఉండి పోయింది. శ్రీనివాస్ తన ఇద్దరి కొడుకులను తీసుకొని సోమవారం ఉదయం కాల్వశ్రీరాంపూర్ కు వచ్చి అదే రోజు ఇద్దరు పిల్లలను తన వెంట పాఠశాలకు తీసికెళ్ళి తిరిగి వస్తుండగా పెద్ద కొడుకు మనోక్షిత్ ప్రమాదంలో మృతి చెందాడు. ప్రమాదము జరిగిన విషయము తెలుసుకున్న తోటి ప్రభుత్వ ఉపాధ్యాయులు కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలివచ్చారు. ఎస్సై రాజవర్ధన్ సంఘటనా స్థలానికి వెళ్లి మృతి చెందిన మనోక్షిత్‌ను పోస్ట్ మార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అజాగ్రత్తగా కారు నడిపిన డ్రైవర్ను అదుపులో తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. బాలుడు స్కూల్ బ్యాగుతోనే మృతి చెంది ఉండడం పట్ల చూసిన ప్రతి ఒక్కరు కన్నీళ్లు కార్చకుండా ఉండలేకపోయారు. ఈ విషయంపై మృతుని తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నేరాలు-దారుణాలు

# అల్ఫోర్స్ ఇ-టెన్నో విద్యార్థులకు కరాటే బెల్టులు, సర్టిఫికెట్‌ల ప్రధానం

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:



విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని, అందులో పాల్గొనేలా ప్రోత్సాహకాలను అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కేల్‌లో పాఠశాలకు చెందిన విద్యార్థులకు కరాటే బెల్టులు, సర్టిఫికెట్‌ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాథమింగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభ కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో పాఠశాలలో నిర్వహింపబడిన 2వ దశ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు వివిధ స్థాయిల బెల్టులను ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. వారికి త్వరలో 3వ దశ శిక్షణ ప్రారంభమవుతుందని చెప్పారు. 28 మంది విద్యార్థులకు ఆరెంజ్ బెల్ట్, 4 విద్యార్థులకు గ్రీన్ బెల్ట్, 1కి బ్లాక్ బెల్ట్, బెల్ట్ గ్రహీతలందరికీ ప్రశంస పత్రాలను అందజేయడం జరిగిందని తెలుపుతూ వారందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి మరిన్ని పోటీలలో విజయ ఢంకా మోగించాలని ముందస్తు అభినందనలు ఆకాంక్షించారు. ఈ.సుహాన్, బి.సహస్ర, ఎన్.కార్తీక్, ఎన్.రిషికేష్, పి.శ్రీనిధి, ఈ.సుహాన్ తదితరులు సన్మానం పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరాటే చీఫ్ ఇన్స్‌స్ట్రక్టర్ వసంత్‌కుమార్, ట్రైనర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం, ఇతర ఔత్సాహికులు పాల్గొన్నారు.

# బీజేవైయం మాజీ అధ్యక్షుడు ప్రవీణ్‌సింగ్‌పై దాడి

## తీవ్ర గాయాలు.. పరిస్థితి విషయం...

## గాంధీ ఆస్పత్రిలో చికిత్స

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన బీజేవైయం మాజీ అధ్యక్షుడు ప్రవీణ్‌సింగ్ ఠాకూర్‌పై ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు. స్థానికుల వివరాల ప్రకారం మోచీ బజార్ ప్రాంతంలో ప్రవీణ్‌సింగ్‌పై 5గురు వ్యక్తులు దాడి చేయగా, పోలీసులకు సమాచారం అందజేశామన్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడి రక్తపు మడుగులో ఉన్న బాధితున్ని అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషయంగా ఉండడంతో వైద్యుల సూచనల మేరకు కుటుంబ సభ్యులు ప్రవీణ్‌సింగ్‌ను గాంధీ ఆస్పత్రిలో చేర్పించి చికిత్సనందిస్తు ఒడగా, తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషయంగా ఉన్నటు ్ల కుటుంబ సభ్యులు తెలుపు తున్నారు. ఈ దాడి విషయంలో కోరుట్ల ఎస్సై సతీష్ మాట్లాడుతూ స్థానిక అయిలాపూర్ దర్వాజ నుండి బైక్‌పై వెళ్తున్న ప్రవీణ్ సింగ్‌పై ఐదుగురు వ్యక్తులు దాడి చేశారని, దాడికి గల కారణాలు తెలియరాలేదన్నారు. బాధితుని కుటుంబ సభ్యుల వివరాల మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. పోలీసుల అదుపులో దాడికి పాల్పడిన వారు ఉన్నట్లు సమాచారం.

# రోడ్డుపై గుంతల మరామ్మత్తులు వెంటనే చేపట్టాలి

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామం నుండి చిన్న ముల్కనూర్ వరకు గల ప్రధాన రహదారి మరామ్మత్తులు వెంటనే చేపట్టాలంటూ జనసేన పార్టీ హుస్నాబాద్ నియోజక వర్గం ఆధ్వర్యంలో కొండాపూర్ రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ తగరపు శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు గుంతలు పడి నెలలు గడుస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. హుస్నాబాద్ నుండి చిగురుమామిడి మండలం మీదుగా వెళ్ళే ప్రధాన రహదారి కావడం, నిత్యం రద్దీగా ఉండే రోడ్డు కావడంతో ప్రయాణీకులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డుపై ఉన్న గుంతలు తప్పించబోయి కిందపడి ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే రోడ్డు మరామ్మత్తు పనులు చేపట్టాలని లేనిచో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు రోడ్డుపై బైఠాయించి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు మల్లెల సంతోష్, పొడిశెట్టి విజయ్, గుండ సాయి చంద్, మొలుగూరి అరవింద్, కత్తెరమల్ల శ్రీకాంత్, బోయిని ప్రసాద్, బత్తుల సాయితేజ, కొలుగూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక ఈటల దుష్ప్రచారం

## -హుజురాబాద్‌లో ఈటెల రాజేందర్ ధర్నాను ఖండిస్తున్నా స్థానిక బిఆర్ఎస్

కరీంనగర్ ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా అభివృద్ధిని చూసి ఓర్వలేక, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జి.వి.రామకృష్ణారావు ఆరోపించారు. భర్త చనిపోయిన కుటుంబాన్ని పోషించడానికి చికెన్ సెంటర్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న, హుజురాబాద్ నియోజకవర్గంలోని ఓ ముస్లిం మహిళపై అఘాయిత్యానికి పాల్పడిన చెల్పూర్ సర్పంచ్‌కి మద్దతుగా ఈటల రాజేందర్ ధర్నా చేయడాన్ని ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హోటల్ జి.వి.రామకృష్ణారావు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధ్యత గల ఎమ్మెల్యే హోదాలో ఉన్న ఈటల రాజేందర్‌కి ఎవరిని పరామర్శించాలి .. ఎవరికోసం ధర్నా చేయాలో కూడా తెలియడం లేదని విమర్శించారు. బాధిత మహిళను కాకుండా, బాధించిన వారి తరుపున ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నిలబడటం దేనికి నిదర్శనమో తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈటల రాజేందర్ హుజూరాబాద్‌లో చేసిన ధర్నాకు ప్రశ్చాతాపంతో హుజూరాబాద్ ప్రజలకు అంబేద్కర్ విగ్రహం ముందు ముక్కు భూమికి రాసి క్షమాపణ చెప్పాలన్నారు. హుజూరాబాద్ ఆత్మ గౌరవం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి చూపించారని, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీలు, కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ, గిరిజనుల యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వలేదని ఈటలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రంపై పోరాడి రాష్ట్రానికి ఇవి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ని గద్దె దించుడే నా లక్ష్యం అన్నావ్, ఎవరిని గద్దె దించాలి? ఎవరిని ఉంచాలి అని తెలంగాణ రాష్ట్ర ప్రజలే నిర్ణయిస్తారని ఈటలకు ఆయన హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలు, వ్యాపారులకు దేశ సంపద దోచిపెడుతుందని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో 350 పార్టీల అధ్యక్షులతో తెలంగాణ ఏర్పాటు కోసం అనుకూలంగా లేఖలు తీసుకువచ్చిన చరిత్ర కేసీఆర్‌ది అని తెలిపారు. ఈటల రాజేందర్ ఫ్రస్టేషన్‌లో ఉన్నాడని, కరీంనగర్ జిల్లా నాయకులకు ముఖ్యంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో పదవులు వస్తే ఓర్వలేక తప్పుడు విమర్శలు చేస్తున్నాడని అని ఆయన ఆరోపించారు. ప్రెస్ మీట్‌లో జిల్లా జడ్పి చైర్ పర్సన్ కనుమల్ల విజయ, బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు హరిశంకర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ కిట్ల అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా అందిస్తున్న రంజాన్ కిట్‌లను కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ సూచనలతో స్థానిక 22వ వార్డులో అందజేశారు. ఈ సందర్భంగా మైనార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి.అర్బాజ్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కు, వజ్జు, యాసిర్‌లతో పాటూ మహిళలు పాల్గొన్నారు.

## జంబిగద్దె స్థలాన్ని పరిరక్షించాలి

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణ శివారులోని సంగెం రోడ్‌లో గల సర్వే నెంబర్ 924సర్వేనెంబర్‌లో గల 52ఎకరాల జంబిగద్దె భూములను పరిరక్షించాలని కోరుతూ హిందూ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఇందూరి సత్యం ఆర్డీఓకు వినతి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా పట్టణంలో ఈ సర్వే నెంబర్ గల భూమిపై చర్చ జరుగుతుందన్నారు. 1950సంవత్సరం నుండి కాస్ర పహణీలో పూర్తి విచారణ జరిపితే అట్టి భూమి జంబిగద్దె భూమిగా రికార్డులో ఉంటుందని, ఆ భూమి పూర్తిగా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి సంబంధించినదిగా తెలుస్తుందన్నారు. కొన్ని సంవత్సరాలు క్రితం స్వార్థ రాజకీయ నాయకులు ప్రభుత్వ భూమిగా ప్రచారం చేస్తున్నారని, దాదాపు 1000సంవత్సరాల నుండి అతి పురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరస్వామికి సంబంధించిన మాన్యం భూమియన్నారు. 2023 మార్చి దసరా ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ బడ్జెట్‌లో దసరా ఉత్సవాల కోసం జంబిగద్దె కొరకు నిధులు కేటాయించారని, ఇట్టి భూమికి పూర్తి స్థాయిలో హద్దులు కేటాయించి, మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయాలని హిందూ ఐక్యవేదిక తరుపున కోరుతున్నామన్నారు.



## ఉచిత నేత్ర వైద్య శిబిరం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని కోటి నవదుర్గా మహిళా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలీ భవనంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు ఆడెపు కమలమధు మాట్లాడుతూ సేవ కార్యక్రమాల్లో కోటి నవదుర్గా క్లబ్ ముందు వరుసలో ఉందని, ఈ సంవత్సరం సుమారు 2వందల ఉచిత కంటి ఆపరేషన్లు చేయించా రన్నారు. ఈ రోజు శిబిరంలో 190మందిలో 58మోతెబిందు ఆపరేషన్‌కు రేకుర్తికి పంపించారని తెలిపారు. ముందుందు మరిన్ని సేవ కార్యక్రమాలు చేస్తారని తెలిపారు. 320జీ వైస్ గవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు కోటి నవదుర్గా మహిళా లయన్స్ క్లబ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి రమ, కోశాధికారి రమ్య, ఆర్‌సీ ఉపాకిరణ్, జడ్సీ చాప వందన, రాధిక, గీత, హిమబిందు, పీఆర్‌సీలు ఆడెపు మధు, చాప కిశోర్, పీజెడ్‌సీలు పోతని ప్రవీణ్, గుంటుక సురేష్, జక్కని ధనుంజయ్, మంచాల జగన్, వనపర్తి చంద్రం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికి దిక్సూచి లాంటిది: ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్

తుంగతుర్తి, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశానికి దిక్సూచిలా ఉన్నాయని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మీ చెక్కులతో పాటు పేద ముస్లింలకు రంజాన్ దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. అదేవిధంగా రాష్ట్రంలో కులాలకు, ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ దీపిక యుగంధర్‌రావు, తాశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, నాయకులు గుండగాని రాములుగౌడ్, దొంగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నిరసన

పెన్‌పహాడ్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:

మండలంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమని పర్మినెంట్ చెయ్యాలని రాష్ట్ర పిలుపు మేరకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో మండల జూనియర్ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు దారావత్ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. హామీ ఇచ్చిదని హామీ మేరకు ఎటువంటి ప్రకటన చెయ్యకపోవడంతో పాటు వేతనాలు కూడా ప్రతి మూడు నెలలకు అందించడంతో కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం హామీ నెరవేర్చాలని విధులు నిర్వహిస్తూనే భోజన విరామ సమయంలో నిరసన తెలిపామని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు శ్రవణ్‌కుమార్, క్రిష్ణ వేణు, రమేష్‌నాయక్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ పనుల పరిశీలన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో రూ. 6కోట్ల 50లక్షలతో నిర్మిస్తున్న వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ రూఫ్ డోమ్ తుది దశ పనులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ సూచనల మేరకు మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్ పరిశీలించారు. మార్కెట్‌లో జరుగుతున్న పనులు పర్యవేక్షించి, పలు సూచనలిచ్చారు. నిర్మాణ పనులను మరింత వేగంగా చేసి ప్రజలకు మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ అభినయ్, కౌన్సిలర్ పోగుల ఉమాలక్ష్మీనారాయణ, వర్క్ ఇన్స్ పెక్టర్ సురేష్, సైట్ ఇంజనీర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులరైజ్ చేయాలంటు కార్యదర్శుల డిమాండ్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల మండలంలోని అయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జిలతో విధులకు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈనెల 28 నుండి సమ్మె చేపట్టనున్నట్లు కోరుట్ల ఎంపీడీఓ నీరజకు సమ్మె నోటీసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పృథ్వీ, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెషరర్స్ నరేష్, మాధవి, కార్యదర్శులు పాల్గొన్నారు.

## పిఏపల్లి మండలాన్ని ఆదర్శమండలంగా అభివృద్ధి చేస్తాము

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్17, ప్రభాతవార్త:

పిఏపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నానని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశాన్నికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో మండలంలో నీటి ఎద్దడినివారణకు మిషన్ భగీరథ నీరు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు, రైతులు పొలాల వద్దనే దాన్యాన్ని ఆరపెట్టుకొని తేమ శాతం 17 వచ్చే విధంగా చేసుకొని దాన్యాన్ని ఐకెపి కేంద్రాలకు తీసుకరావాలని అన్నారు, నాణ్యతతో కూడిన ధాన్యం తీసుకొచ్చి నిర్వాహకులకు సహకరించాలని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఆయన అన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయల కల్పన కృషి చేస్తానని ఆయన తెలిపారు, అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఆయన కోరారు. అధికారులు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమా పథకాలు ప్రజలు చేరవేయడంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు, రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పిఏపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, ఎంపిడివో మోహన్‌రెడ్డి, తహశీల్దార్ లాల్‌బహుదూర్‌శాస్త్రి, మండల అధికారులు, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రిలో... 24వేళ్లతో జన్మించిన నవజాత శిశువు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రవళి-సాగర్ దంపతులకు 24వేళ్లతో కూడిన నవజాత శిశువు ఆదివారం రాత్రి జన్మించింది. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరెండెంట్ సునీతరాణి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల గ్రామానికి చెందిన దండవేని రవళి అనే మహిళ మొదటి కాన్పు కోసం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. ఆమెకు ఆదివారం సాధారణ కాన్పు చేయగా మగ శిశువు జన్మించగా, ఆ బాలునికి కాళ్లకు, చేతులకు ఆరేసి వేళ్లు కలిగి ఉన్నాడన్నారు. మేనరికంలో పెళ్లి చేసుకోవడం ద్వారా ఇలాంటి సంఘటనలు జరుగుతాయని, చేతులకు, కాళ్లకు ఆరు వేళ్లు ఉండడాన్ని పాలిడాక్టియా విధానం అంటారన్నారు. ఈ విధానంలో జన్మించిన శిశువులకు గుండె సంబంధిత వ్యాధులు, ఇతర వ్యాధులు వచ్చే అవకాశాలుంటాయని, ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారన్నారు.

## గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా :జడ్పీటీసీ శోభరాణి

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్17, ప్రభాతవార్త:



మండలంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ జడ్పీఫ్లోర్ లీడర్ జడ్పీటీసీ అలుగుబెల్లి శోభరాణిఏ.విరెడ్డి అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రంలో మురికి కాలువ నిర్మాణ పనులకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిఏపల్లి ఎంపిటీసీ నిధుల నుండి మంజూరైన 3 లక్షల రూపాయలతో గ్రామాలలోని మురికి కాలువ నిర్మాణాల పనుల కోసం నిధులు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అలుగుబెల్లి ఏ.వి.రెడ్డి, ఎంపిటీసీ పిల్లి సత్యాశ్రీయాదగిరి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ఎల్లయ్య, ఉప సర్పంచ్ సుప్రీత శ్రీనివాస్, ఎంపిటీసీలు మదుసుదన్‌రెడ్డి, సునితగోవర్ధన్‌గౌడ్, నారాయణ, మాజీ సర్ప ంచ్ పల్లె సత్యనారయణగౌడ్, ఘనపురం శంకర్, నాయకులు పోతెం సహదేవుడు, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆమటి శివ, పేర్ల కొండల్, జెల్ల బుచ్చయ్య, నరేందర్, పేర్ల నగేష్, శ్రీను, శ్రీరాంనాయక్, దుర్గేష్, రామచెంద్రం తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొండపాకోనిగూడెం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్, చెర్వుగట్టు మాజి డైరెక్టర్ మేక వెంకట్ రెడ్డి, చిన్ననారాయణపురం సర్పంచ్ కొత్త నర్సింహ, అలుగుబెల్లి సత్తిరెడ్డి, వార్డు సభ్యులు పరమేశ్, భీష్మాచారి, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ప్రారంభానికి సిద్ధమైన గ్రంథాలయం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



ఒక మంచి పుస్తకం మంచి స్నేహితుడితో సమానం అని అంటారు.పుస్తక పఠనం చేసేవారికి సాహిత్య ప్రియులకు పుస్తకం చదవడం ఒక అలవాటుగా ఉంటుంది. ఈ రోజుల్లో పుస్తకాలు చదివే అలవాటు తక్కువ అయిపోయింది. కొడిమ్యాలలో ఎన్నో సంవత్సరాల నుండి గ్రంథాలయం నిర్వహిస్తున్నారు. గతంలో గ్రంథాలయ భవనం శిథిలం కాగా మళ్లీ అంగడి బజారులో పునర్నిర్మించారు.గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో రూ.25 లక్షలతో నిర్మితమవుతున్న ఈ గ్రంథాలయం ప్రారంభానికి సిద్ధమయ్యింది.దీనితో కొడిమ్యాలలో పుస్తకాలు చదివే వారికి బాధతీరినట్లే గ్రంథాలయం ఏర్పాటు కొరకు పుస్తక పఠన ప్రియులు ఎదురుచూస్తున్నారు.

## పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన ఎఎంసి చైర్మన్

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ భారాస నాయకులు మాదాసు పోచన్న తండ్రి మాదాసు మల్లయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన పెద్దకర్మకు వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ సోమవారం హాజరయ్యారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన వెంట పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,ముగాల సత్యం,సిగిరి ఆనంద్,రంగు తిరుపతి,పడిదాం వెంకటేష్,అలుగం తిరుపతి,ఆదే శంకర్,శేరి చంద్రయ్య,మాదాసు సత్తయ్య,మాదాసు గంగాధర్ ఉన్నారు.

## చిరుతల రామాయణ నాటక ప్రదర్శనకు పోనుగోటి విరాళం

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్‌రావుపేట గ్రామంలో ఈనెల 17వ తేదినా ప్రారంభం కానున్న చిరుతల రామాయణ నాటక ప్రదర్శనకు ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోనుగోటి విజయ రంగారావు రూ.10 వేలు విరాళం ఆయన స్వగ్రామం కిషన్‌రావుపేటలో రామాయణ పాత్రదారులకు ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెరుగు కొమురయ్య,మాజీ ఎంపిటిసి మాచర్ల వజ్రరాజేందర్,అన్నామనేని వెంకటేశ్వర్‌రావు,కుమ్మరి వెంకటేష్,ఎట్టం నర్సయ్య,పుదరి శ్రీనివాస్,సమ్మెట బాపు రాజు,కాశ హనుమంత్,ఎడ్ల తిరుపతి,నడెం సాగర్,ఉప్పు రెడ్డి,బ్రహ్మాండ్లపల్లి రఘు,చల్లురి రాయలింగు,పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోనే దేవాలయాల అభివృద్ధి

### చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలోనే దేవాలయాల అభివృద్ధి అధికంగా జరుగుతుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.కొడిమ్యాల మండలంలోని శనివారం పేట గ్రామంలో సిజిఎఫ్ నిధుల నుండి రూ.10 లక్షలతో నిర్మించే పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి సోమవారం రోజున చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శంకు స్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వల్లనే దేవాలయాల అభివృద్ధి అవుతున్నాయని అన్నారు.75 సంవత్సరాల చరిత్రలో గ్రామాల్లోని



దేవాలయాలను గత పాలకులు పట్టించుకున్న పాపాన పోలే దన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పునుగోటి ప్రశాంతి కృష్ణారావు,స్థానిక సర్పంచ్ బందరు ఎల్లవ్వ హన్మయ్య,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్లు మేన్నేని రాజ నర్సింగా రావు, బండ రవీందర్‌రెడ్డి, పోలు రాజేందర్,ఎఎంసి చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి,వైఎస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్, బిఆర్ఎస్ అధ్యక్షులు అంకం రాజేశం,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్,సర్పంచులు ఏగుర్ల తిరుపతి,తునికి నర్సయ్య, ఎంపిటిసి డబ్బు జగన్ మోహన్‌రెడ్డి,బసనవేని మహేష్,ఉప సర్పంచ్ గోలి ఐలయ్య,నాయకులు గంగుల మల్లేష్ యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తైదల లక్ష్మణ్, కొత్తూరి స్వామి,నేరెళ్ల మహేష్,గడ్డం లక్ష్మారెడ్డి, చెల్ల లక్ష్మణ్,పర్లపల్లి ప్రభుదాస్, అజయ్‌రెడ్డి, అరుణ్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండుటాకులపై దాడులు అమానుషం

### సీనియర్ సిటీజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :

రాష్ట్రంలో పండుటాకులపై జరుగుతున్న పాశవిక దాడులు అమానుషమని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పండుటాకులపై పాశవిక దాడులు అమానుషం అనే అంశంపై స్థానిక టిఎన్జీవో సమావేశ మందిరంలో సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన వక్తగా సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడారు. కొత్తగూడెంలో కన్నూ మిన్ను తెలియని ఓ వ్యక్తి బూటు కాళ్లతో దాడి చేసి వృద్ధ జంటను విచక్షణ రహితంగా దాడి చేయడం అందులో వృద్ధుడు మరణించిన విషయం హృదయ విదారకమన్నారు.ఆ నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఇటువంటి దాడులు పునరా వృతం కాకుండా చూడాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,పోలీసు అధికారులను తమ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు పి.నర్సింగారావు తరపున కోరారు.ఈ సదస్సులో జిల్లా గౌరవ అధ్యక్షుడు మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపా ధ్యక్షులు బొల్లం విజయ్, పి.హన్మంత్‌రెడ్డి, ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.అశోక్ రావు, కె.సత్య నారాయణ, కోశాధికారి వెల్మల ప్రకాష్‌రావు, సంయుక్త కార్య దర్శులు బొబ్బాటి కరుణ,



రాజ్‌గోపాల్‌చారి, విట్టల్,పబ్బా శివానందం, రాజ్ మోహన్, దేవేందర్‌రావు, సైఫొద్దీన్, గంగాధర్, గంగారెడ్డి, మురళీధర్,వేణు గోపాల్ రావు, మున్నూరు కాపు యువజన సంఘం అధ్య క్షుడు బందారి విజయ్,టిబిసి జెఏసి ఉపా ధ్యక్షుడు సింగం భాస్కర్,సీనియర్ సిటీజన్స్, పెన్షనర్స్ జిల్లా, డివిజన్, మండల, పట్టణాల ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

### చేసిన జెడ్పిటిసి రాజేంధర్

బుగ్గారం,ప్రభాతవార్త :



బుగ్గారం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రోజున ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను 28 మంది లబ్దిదారులకు జెడ్పిటిసి బాధినేని రాజేందర్ రూ.10 లక్షల 14 వేల 5 వందలు విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి బాధినేని రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారం ధర్మపురి నియోజకవర్గంలో అత్యధిక సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.ఈ సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల ద్వారా పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జోగినపల్లి సుచేందర్,మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ రహమాన్,మద్దునూర్ ఎంపిటిసి గాలిపెల్లి మహేష్,బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మూల శ్రీనివాస్‌గౌడ్, అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల క్రమబద్దికరణకు మొదలైన దరఖాస్తు ప్రక్రియ

### - మండలతహసీల్దార్ అంబటి రజిత

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రభుత్వ స్థలాల క్రమ బద్దికరణకు మీసేవా ద్వారా దరఖాస్తు ప్రక్రియ మొదలైందని మండల తహసీల్దార్ అంబటి రజిత తెలిపారు. అక్రమిత అసైన్డ్, అభ్యంతరం లేని ఇతర ప్రభుత్వ స్థలాలు అర్బన్ సీలింగ్ భూము లను క్రమబద్దికరణ చేసేందుకు ప్రభుత్వం నిబంధనల మేరకు అనుమతినిచ్చిందని తెలిపారు. మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 125 చ.గజముల లోపు స్థలాలు ఉన్న పేదలకు ఉచితంగా అంతకన్నా ఎక్కువ విస్తీర్ణం ఉంటే మార్కెట్ ధరకు ప్రభుత్వం క్రమ బద్దికరించనున్నట్లు తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆక్రమణదారులు 2014జూన్ 2వ తేదిలోపు సంబంధిత స్థలంలో నివాసం ఏర్పాటు చేసుకుని ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం సవరించిందనిఅన్నారు. 2020 జూన్ 2వ తేదిలోపు ఆదీనంలో ఉన్నట్లు ఆదారములు చూపాల్సి ఉంటుందని తెలిపారు. అంతకుముందు ఆ స్థలంలో నిర్మాణం చేసుకుని నివాసం ఉంటున్నట్లు ఆదారం చూపాల్సి ఉంటుందనిఅన్నారు. ఇంటిపన్ను ఇంటినెంబరు రశీదు నల్లాపన్ను విద్యుత్ బిల్లు లాంటివి ఆదారాల క్రింద దాఖలు చేయాలని అన్నారు. రేషన్ కార్డు, ఆదార్‌కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు దరఖాస్తుతోపాటు జత చేయాలని సూచించారు. 125 చ.గజముల కంటే ఎక్కువ స్థలం ఆక్రమించుకున్నవారికి జిఒ 59 ప్రకారం మార్కెట్ ధర లెక్కిస్తారని అన్నారు. 126 నుండి 250 గజముల వరకు రిజిస్ట్రేషన్ ధరలో 50% చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. 500 గజాలు దాటితే 100% రిజిస్ట్రేషన్ ధర, 251 నుండి 500 గజాల లోపు అయితే 75% చెల్లించాలని అన్నారు. వాణిజ్య అవసరాల కోసం వాడుకునే స్థలంఅయితే పరిమాణంతో నిమిత్తం లేకుండా రిజిస్ట్రేషన్ ధర చెల్లించి క్రమబద్దికరించుకోవల్సి ఉంటుందని అన్నారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మెటుపల్లి వార్త

# మిషన్ భగీరథ నీళ్ళకై భగీరథ ప్రయత్నాలు చేస్తున్నాం

ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండలంలోని ఆవునూరు గ్రామంలో మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదని మిషన్ భగీరథ నీటి కోసం గత మూడు సంవత్సరాలుగా అపర భగీరథుడు వలే మండలాధికారులకు మిషన్ భగీరథ అధికారులకు ప్రత్యక్షంగాను పరోక్షంగా సోషల్ మీడియా వేదిక ద్వారా సమస్యను తెలియజేయగా తూతూ మంత్రంగా పనులు చేసి అధికారులు వెళ్ళిపోయారని, ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని అవునూరు వాస్తవ్యుడు సొల్ల క్రాంతి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జనహిత కార్యక్రమంలో



ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని ఇకనైనా అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సి ఉందని క్రాంతి అన్నారు. మిషన్ భగీరథ నీటి పైప్‌లైన్‌ల కోసం సీసీ రోడ్లను అనేక చోట్ల పగలగొట్టారని రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని వెంటనే సీసీ రోడ్ల మరమ్మతు కూడా చేపట్టాలని జనహితలో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనట్లు తెలిపారు.

**ఆవునూరు గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయి**

**– ఏఈ సుకన్య**

గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లు కొన్ని ప్రాంతాలకు వస్తున్నాయని కొన్ని చిన్న చిన్న పనులు మిగిలిపోవడం వల్ల ఆ గ్రామంలో వేసిన మిషన్ భగీరథ పైప్‌లైన్ కనెక్షన్లను వాడకపోవడం వల్ల గతంలో ఉన్న నల్ల కనెక్షన్ల ద్వారా నీటి సరఫరా జరుగుతుండడంతో మిషన్ భగీరథ నీరు రాలేదని ఆరోపిస్తున్నారని వారం రోజుల్లో మిగిలిపోయిన చిన్న చిన్న పనులను పూర్తిచేసి పూర్తిస్థాయిలో నీటిని సరఫరా చేస్తామని మిషన్ భగీరథ ఏఈ సుకన్య తెలిపారు.

## నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ నేషనల్ బెస్ట్ మండల్ అవార్డు సాధించిన తిమ్మాపూర్ మండలం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ లో



నేషనల్ బెస్ట్ మండల్ అవార్డు తిమ్మాపూర్ మండలం సాధించింది. కేంద్రప్రభుత్వం నేషనల్ పంచాయతీ అవార్డులలో భాగంగా సోమవారం విజ్ఞాన్ భవన్ న్యూ ఢిల్లీలో కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కిషోర్, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా అవార్డును ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్ ) గరిమా అగర్వాల్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిడివో రవీందర్ రెడ్డి లు స్వీకరించారు. ఈ అవార్డు సాధనకు కృషి చేసిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కలెక్టర్ కర్ణన్, జడ్‌పి సీఈవో ప్రియాంక, డిఆర్‌డివో, డిఎల్పీవో, జడ్‌పిటిసి, వైస్ ఎంపిపి, సర్పంచులు, ఎంపిటిసి, ఉప సర్పంచ్, జిల్లా, మండల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, ఆపరేటర్, మండల సిబ్బందికి, మండల ప్రజలకు ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## చందుర్తిలో పోలీసుల వాహనాల తనిఖీ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో సోమవారం చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపవద్దని కోరారు. వాహనదారులు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్, వాహన కాగితాలు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. నంబర్ ప్లేట్‌లేని వాహనాలకు జరిమానాలు విధించారు. ప్రతిఒక్కరూ నంబర్ ప్లేట్ తప్పకుండా ఉంచుకోవాలని కోరారు

## దరియాపూర్ సర్పంచ్ భర్తపై చేసిన ఆరోపణలు అవాస్తవం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని దరియాపూర్ సర్పంచ్ గాదం స్రవంతి శ్రీనివాస్‌పై చేసిన ఆరోపణలు అవాస్తవమని దరియాపూర్ గ్రామానికి చెందిన దళిత బంధు లబ్ధిదారులు దొమ్మటి లింగయ్య, దొమ్మటి నరేష్ , ఇనుముల సంజీవ్, ఇనుముల కనకయ్య, దొమ్మటి శంకర్, ఇనుముల రవి, దొమ్మటి శంకరయ్య, తడక రాజయ్యలు ఖండించారు. సోమవారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కన్నూరి రాజశేఖర్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో చేసిన వీడియో వైరల్‌ను వారు తీవ్రంగా ఖండించారు. గ్రామానికి చెందిన 13 మంది లబ్ధిదారులను ఎవరిని సర్పంచ్ డబ్బులు అడగలేదని వారు పేర్కొన్నారు. పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ సహకారంతో దరియాపూర్ గ్రామాన్ని దళిత బంధు గ్రామంగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. రాజకీయంగా దెబ్బ తీయడం కోసమే కాంగ్రెస్ పార్టీ నాయకులు దళితుల మధ్య చిచ్చుపెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులపై తప్పుడో ఆరోపణలు చేస్తే సహించబోమని అన్నారు.

## సింగిల్ విండో చైర్మన్ కుటుంబానికి పరామర్శ

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం తక్కలపల్లి సింగిల్ విండో చైర్మన్ ముదిగంటి ముధకర్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. కాగా సోమవారం వారి కుటుంబ సభ్యులను చొప్పదండి నియోజకవర్గం మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు నాగి శేఖర్ పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీకి చెందిన లక్ష్మణాచారి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

చందుర్తి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల వైద్యానికి అందిస్తున్న ఆర్థికసాయం గొప్ప వరంలాంటిదని టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య అన్నారు. వేములవాడ శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఆర్థికసాయం చెక్కులను సోమవారం బాధితులకు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు 2,15,000 రూపాయల విలువ గల చెక్కుల పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్లు కిషన్‌రావు, తిప్పని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అబ్రహం, సెస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, సర్పంచ్‌లు దుమ్ము అంజయ్య, లింగంపల్లి సత్తయ్య, ఎంపిటిసిలు రమేష్‌రావు, నాయకులు బైరగోని రమేష్, ఈర్లపల్లి రాజు, అంబిరి నరేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం అన్ని సంఘాలను ఆహ్వానించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి సంస్థలో ఎన్నికల కాలపరిమితి ముగిసిన తరువాత కూడా ఒకే సంఘానికి గుర్తింపు హోదా ఇవ్వడాన్ని తెలంగాణ రీజనల్ సింగరేణి కార్మిక సంఘం (టిఆర్ఎస్‌కెఎస్)కేంద్ర కమిటీ అధ్యక్షుటు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి అభ్యంతరం తెలిపారు. ఈ విషయాన్ని ఆయన సోమవారం హైదరాబాద్‌లోని సింగరేని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. అయితే ఈ విషయాన్ని సంస్థ ఉన్నత అధికారులకు లేఖ పంపించారు.

## పారిశుద్ధ్య కార్మికులపై ఆగ్రహం వ్యక్తం చేసిన మున్సిపల్ కమీషనర్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులపై జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌరస్తా ఎంప్లాయిస్ కాలనీ పద్మశాలి వాడ, కృష్ణ కాలనీలో మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ సోమవారం పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు, ఏరియా జవాన్లు తడి చెత్త, పొడి చెత్తను సేకరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డులలోని ప్రజల సమస్యలపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మురికి కాలువలలో చెత్త వేయకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. టిఫిన్ సెంటర్లు, బజ్జిల బండ్ల వద్ద చెత్తను రోడ్లపై వేయకుండా డస్ట్ బిన్ లను వాడాలని సూచించారు. పట్టణ ప్రజలు టిఫిన్ సెంటర్ యజమానులు, వ్యాపారులు రోడ్లపై మురికి కాలువలలో చెత్తని వేసిన ప్లాస్టిక్ కవర్లు వాడిన మున్సిపాలిటీ నియమ నిబంధనల ప్రకారం చట్టపరంగా చర్యలు తీసుకుని జరిమానా విధిస్తామని ఆయన అన్నారు.

## ఓదెల మల్లన్న కల్యాణోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈ నెల 21న ఘనంగా ఓదెల మల్లన్న కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణ మహోత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కోదండ రామాలయం ఆవరణలో ఈ నెల 21న శుక్రవారం సాయంత్రం 6గంటలకు ఓదెల మల్లన్న కల్యాణ మహోత్సవాన్ని గోదావరిఖనిలో మొట్టమొదటిసారిగా నిర్వహించనున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కన్నూరి సతీష కుమార్, ఎన్‌వి.రమనారెడ్డి, బొడ్డు రజిత రవీందర్, జనగామ కవిత సర్జోఇని, పెంట రాజేష్, బదావత్ శంకర్ నాయక్, ఎంపిటిసి రమేష్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులున్నారు.



# ఆలయ అభివృద్ధికి దాతల విరాళం

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి దాతలు విరాళాలు అందజేశారు. ఆలయంలో సిద్దోగం కార్యక్రమం జరుగుతుండగా ఆలయ అభివృద్ధి కొరకు దాతలు విరాళాలు అందజేశారు. గ్రామానికి చెందిన గోలి నర్సయ్య భక్తుల తాగునీటి కోసం వాటర్ ఫిల్టర్ కొరకు 50 వేలు విరాళం అందజేశాడు. అలాగే గ్రామ సర్పంచి చిలుక అంజిబాబు ఆలయం చుట్టూ మట్టితో చదును చేయుట కొరకు 20 వేలు అందజేశారు. మాజీ సర్పంచ్ జువ్వాడి అనిల్‌రావు, సౌండ్ బాక్సుల ఏర్పాటు కొరకు 20 వేలు అందజేశారు. రేకుల షెడ్డు కొరకు జెపి రావు విరాళం అందజేశారు. బానాల మల్లారెడ్డి సిద్దోగం పూజా సామాగ్రి కొరకు 30 వేలు అందజేశారు. సామ వీర రమణయ్య అన్నదానం కోసం సహకరించారు. దుబాయ్ మిత్రమండలి సభ్యులు డెకరేషన్ లైట్ల కోసం 1,35,000 విరాళాలు అందజేశారు. రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు అందజేసిన గ్రామస్తులను, ఎన్నారైలను పలువురు అభినందించారు.

# భక్త జనసంద్రం...రాజన్న సన్నిధానం

వేములవాడ, ప్రభాతవార్త :

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి క్షేత్రం సోమవారం సందర్భంగా స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులతో భక్తజన సంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు చెల్లించుకున్నారు. వేకువ జామునే పవిత్ర



పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారి దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వర పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్


సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా అధికారులు స్పందించి సత్వర పరిష్కరించాలని జిల్ల అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అధికారులు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సి భాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని అన్నారు. పెండింగ్ పిర్యాధులను వెంటనే పరిష్కరం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు కేంద్రం ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని విద్యానగర్ ,గీతనగర్ లో కంటి వెలుగు కేంద్రన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 18 సంవత్సరాలు పైబడిన వారందరికి ఉచితంగా కంటి పరిక్షలు నిర్వహించి తగిన అద్దలు,మందులు అందించడం జరుగుతుందని అన్నారు. వార్డులోని ప్రజలందరు సద్వినియెగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ వచ్చినప్పటి నుండి జ్వర సర్వే వంటి స్వరేలు నిర్వహించకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యదికారి సుమాన్ మోహన్, పట్టణ అద్యక్షుడు జింద చక్రపాణి, కంటి పరిక్ష వైద్యులు బచ్చు బాను, జిందం దాసు, శ్రీనివాస్, సునంద తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్‌కు భూమి కేటాయించాలని తహశీల్దార్‌కు వినతి

ముత్తారం/కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మార్కెట్ యార్డ్‌కు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ తహశీల్దార్ దత్తు ప్రసాద్‌కు ఎఎంసి చైర్మన్ దాసరి రాజలింగు, వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మి, కార్యదర్శి ఈర్ల సురేందర్ సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. 2015లో కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ ఏర్పడిందని, ఇప్పటి వరకు మార్కెట్ భవన, మార్కెట్ యార్డ్ నిర్మాణం కాలేదని, దీని కోసం భూమిని కేటాయించాలని కోరారు. మార్కెట్ యార్డ్ లేకపోవడంతో ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల రైతులు, పెద్దపల్లి మార్కెట్‌లో పత్తి పంటను అమ్మాల్సి వస్తోందని, దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి ద్వారా తెలిపారు. వెంటనే మార్కెట్ యార్డ్‌కు 10 నుంచి 15 ఎకరాల భూమిని కేటాయించాలని ఈ వినతి ద్వారా కోరారు.

# మైనారిటీ అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి

ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్రంలోని మైనారిటీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో అభ్యున్నతి చెందేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా రంజాన్ సందర్భంగా పేద ముస్లింల కోసం వచ్చిన నూతన బట్టలను ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె.వరంధన్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, రైతు బంధు మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్‌లు వేల్పూరి సంపత్ రావు, నెత్తెట్ల మహేందర్, మేడగోన సతీష్, తుంగాని సమ్మయ్య యాదవ్‌తోపాటు ఆర్ఐ రాజిరెడ్డి పాల్గొన్నారు.






# ముమ్మరంగా కంటి వెలుగు కార్యక్రమం

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో రెండోవిడత కంటి వెలుగును ఎంపీపీ పడగల మానస సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. కంటి వెలుగును గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వైద్య పరీక్షలు చేసేఉకున్న పలువురికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాట్ల మధు, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్, ఫ్యాక్స్ డైరెక్టర్ విజయేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాజిరెడ్డి, నాయకులు మాట్ల శంకర్, కొత్తపల్లి శ్రీనివాస్, బొల్గం సతీష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రషీద్, ఆఫ్రోజ్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్లకు బదులు నగదు ఇవ్వాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గొర్లకు బదులు ప్రభుత్వం యాదవ కులస్తులందరికీ నగదు ఇవ్వాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం గంభీరావుపేట మండలం కోళ్ళమద్ది గ్రామంలో నిర్వహించిన యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యాదవుల కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఐదు వేల కోట్లను కేటాయించాలని అన్నారు. మంత్రి కేటీఆర్ గ్రామంలో సామూహిక గొర్ల షెడ్లను నిర్మిస్తామని చెప్పి ఇప్పటివరకు నిర్మించలేదని ఆరోపించారు. రెండో విడత పంపిణీలో గొర్రెలకు బదులు పంపిణీదారులకు నగదు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవ కులస్తులు పాల్గొన్నారు.

# ముస్త్యాలలో చలి వేంద్రం ప్రారంభం

ముత్తారం/కమాన్‌పూర్, ప్రభాతవార్త.



వేసవి దృష్ట్యా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో సర్పంచ్ రామగిరి లావణ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆమె ప్రారంభించారు. ముస్త్యాల నుంచి మంథనికి వెళ్లే నూతన రోడ్డు వద్ద వాహనదారుల కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, రామగిరి నంబమ్మ, కన్నం బొందయ్య జ్ఞాపకార్థంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.

# ప్రజల కోసం పని చేయడం నా భాధ్యత

- ఓ నేరస్థుడు మరో నేరస్థుడి కోసం ధర్నా - ఈటల రాజేందర్‌వి హత్య రాజకీయాలు
- ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి



**హుజూరాబాద్, ప్రభాతవార్త :** ప్రజల కోసం పని చేయడం నా భాద్యత అని, అధికారులకు పనులు చేయకపోతే ప్రశ్నిస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రాణాపాయ స్థితిలో ఉన్న భాదిత మహిళను పరామర్శించకుండా నిందితుని కోసం ధర్నా చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. మహిళలను కించపరిచే నీకు భారతమాతకు జై అనే అర్హత లేదని అన్నారు. చెల్పూర్ గ్రామానికి చెందిన మహిళను గత మూడు యేండ్లుగా డబ్బా తొలగించాలని ఇబ్బందిలకు గురి చేస్తూ ఆమె ఆత్మహత్యయత్నానికి కారణమైన ఆ గ్రామ సర్పంచ్‌పై కేసు పెడితే అక్రమ కేసు ఎలా అవుతుందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఈటల రాజేందర్ నిర్వహించే కార్యక్రమాలకు హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు ఎవరు రావడం లేదని, వేరే జిల్లాల నుండి నాయకులను, కార్యకర్తలను తెప్పించుకునే పరిస్థితిలో ఉన్నాడని అన్నారు. ఈటల రాజేందర్‌వి హత్య రాజకీయాలని అన్నారు. వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బాలరాజును చంపించింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. హుజూరాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్‌పై అప్పటి సిఐ మాధవిని అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించి ప్రవీణ్ మృతికి కారణం నువ్వు కాదా అని అన్నారు. ప్రవీణ్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేసిన తనపై కూడా కేసులు పెట్టాడని తెలిపారు. పేద దళితులపై అక్రమ కేసులు పెట్టి కొట్టించింది వాస్తవం కాదా ఆయన ప్రశ్నించారు. జై శ్రీరాం అని దేవరాంజాల భూములను, జై భీమ్ అంటూ దళితుల భూములను ఈటల రాజేందర్ కాజేశాడని ఆయన ఆరోపించారు. నియోజకవర్గంలో దళిత బంధు రాలేదని, దళితబంధు ద్వారా మంజూరైన కార్లను ప్రారంభించలేదా అని ప్రశ్నించారు. చెల్పూర్ గ్రామంలో 14 యేండ్లుగా నిర్వహిస్తున్న వితంతు మహిళ షాపును ఎందుకు తొలగించారని, రంగాపూర్ గ్రామ సర్పంచ్ 14 యేండ్లుగా నివాసం ఉంటున్న పేద బ్రహ్మణుని ఇళ్ళు కూల్చివేశాడని తెలిపారు. సిఎం కెసిఆర్, బిఆర్ఎస్ లేకుంటే ఈటల రాజేందర్ ఈ పదవులు, రాజకీయ జీవితం ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. ఈటల రాజేందర్ బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాలు గడుస్తున్న నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా తేలేదని అన్నారు. ఏ ముఖం పెట్టుకొని ప్రజలు ఓట్లు అడుగుతామని అన్నారు. బిజెపి కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందకుండా చేస్తున్నామని అనడం సిగ్గుచేటని పేర్కొన్నారు. బిజెపి కార్యకర్తలైన కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన సంపత్, గూడూరు గ్రామానికి చెందిన కుమారస్వామిలకు రైతు భీమా పథకం కింద రూ. 5 లక్ష చెక్కులను అందజేశామని తెలిపారు. వందలాది మంది బిజెపి కార్యకర్తలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఓ నేరస్తుడు మరో నేరస్తుడి కోసం ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈటల రాజేందర్ దళితబంధు రాలేదని అబద్దపు ప్రచారాలు చేస్తున్నాడని, నియోజకవర్గంలో 18 వేల 21 మందికి దళిత బంధు ఇచ్చామని, దళిత బంధు రాని వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచిస్తామని తెలిపారు. అనంతరం లారీ అసోసియేషన్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపల్ చైర్ పర్సన్లు గందె రాధిక, తక్కెలపల్లి రాజేశ్వర్‌రావు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు ముక్క రమేష్, తాళ్ళపల్లి శ్రీనివాస్, తోట రాజేంద్ర ప్రసాద్, కళ్ళపల్లి రమాదేవి, మారెపల్లి సుశీల, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి హటావో దేశ్‌కి బచావో

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టేందుకే చైతన్య యాత్ర
- మే 1 నుండి పల్లె పల్లెకు సిపిఐ - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి




**హుజూరాబాద్, ప్రభాతవార్త:** బిజెపి మళ్ళీ అధికారంలోకి వస్తే ప్రమాదకర పరిస్థితులు ఉంటాయని, బిజెపి హటావో దేశ్‌కి బచావో నినాదంతోనే ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. సిపిఐ అధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర సోమవారం హుజూరాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిపిఐ పార్టీని జాతీయ హోదా రద్దు చేయడం మోడి కక్ష్య సాధింపు చర్య అని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి దళితులపై దాడులు మరింత పెరగాయని ఆయన ఆరోపించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే విదేశాలలోని నల్ల ధనాన్ని తీసుకువచ్చి ప్రజలకు పంచుతానని హామీ ఇచ్చి యేండ్లు గడుస్తున్న ఇప్పటికి పంపిణీ చేయలేదని అన్నారు. మోడి అధికారంలోకి వచ్చిన సమయంలో 50 కోట్ల ఆస్తి ఉన్న ఆదాని ప్రస్తుతం 50 లక్షల కోట్లకు ఎలా ఎదిగాడని ఆయన ప్రశ్నించారు. దేశంలోని ఎమ్మెల్యేలకు, ఎంపిలకు వెలగట్టే దౌర్భగ్య పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. 26 రాష్ట్రాల్లో సిపిఐకి సభ్యత్వాలు ఉన్నాయని జాతీయ హోదా రద్దు ముమ్మాటికి బిజెపి కుట్ర అని మండిపడ్డారు. నీళ్ళు, నిధులు, నియమాకాలు కావాలని అసెంబ్లీలో కొట్లాడింది తానేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎంత మందికి ఇచ్చారో లెక్క చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్రి వెంకటస్వామి, కర్రె బిక్షపతి, ఎఐఎస్ఎఫ్ నాయకులు రామారపు వెంకటేష్, సిపిఐ జిల్లా నాయకులు, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజలకు సుఖ శాంతులు

- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రామగుండంకు సాగు, తాగునీటి సౌకర్యం కల్పిస్తాం
- సింగరేణి సంస్థ ప్రైవేట్ పూర్తిగా రద్దు చేస్తాం - రామగుండం నియోజక వర్గ పాదయాత్రలో సిఎల్‌పి నేత బట్టి
- ఘనంగా స్వాగతం పలికిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
- అట్టహాసంగా జరిగిన సిఎల్‌పి నేత బట్టి పాదయాత్ర

**గోదావరిఖని, ప్రభాతవార్త** ఉత్తర తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా నుంచి ప్రారంభం అయి గత 33 రోజులుగా విజయవంతంగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర ఆదివారం సాయంత్రం పెద్దపల్లి జిల్లాలోకి మంచిర్యాల జిల్లా ద్వారా గుడిపేట నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ మీదుగా జిల్లాలోకి ప్రవేశం చేశారు. ఈ పాదయాత్రను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సిఎల్‌పి నేత బట్టి విక్రమార్క పాల్గొని గడిచిన 33 రోజులుగా గ్రామగ్రామాన పాదయాత్ర చేస్తూ ప్రజలను కలిసి వారి కష్టాలు, ప్రజా సమస్యలు తెలుసుకొని వారికి భరోసా ఇస్తూ రానున్నది కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం, ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యంగా పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలు సుఖంగా ఉంటారని ఈ సందర్భంగా బట్టి విక్రమార్క ప్రజలను ఉద్దేశించి అన్నారు. ఆదివారం సాయంత్రం వరకు ఆయనకు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరుపున గొప్పగా స్వాగతం పలికారు. పెద్దపల్లి జిల్లా ముర్మూర్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర బహ్మణపల్లికి చేరుకుంది. బ్రహ్మణపల్లిలో మహిళలు, యువకులు, రైతులు పెద్ద ఎత్తున పాదయాత్రకు ఎదురొచ్చి ఘనంగా స్వాగతం పలికారు. బ్రహ్మణపల్లి రచ్చబండ దగ్గర ప్రజలు ఎదురొచ్చి సిఎల్‌పి నేత బట్టి విక్రమార్కకు వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో కొలువులు ఇప్పిస్తామని అధికార పార్టీ నాయకులు విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేసి కొలువులు ఇప్పించకపోగా తీసుకున్న డబ్బులు ఇవ్వడం లేదని సిఎల్‌పి నేతలకు వివరించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అవినీతి దాహానికి మోసపోయిన హరీష అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వెల్లిబుచ్చారు. ఆయన మాట్లాడుతూ బట్టి విక్రమార్క మాట్లాడుతూ మన సంపద, మన కొలువు మనకే దక్కాలని చూసిన తెలంగాణలోలక్ష్యాలు నెరవేరడం లేదని అన్నారు. నిజాం కాలం నాటి జెన్ కో పవర్ ప్రాజెక్ట్ ఆధునీకరణ చేయాలన్న సోయి ఈ ప్రభుత్వానికి లేకపోవడం విచాకరమని అన్నారు. తెలంగాణ వచ్చి తొమ్మిదేళ్లు కావస్తున్న రామగుండం జెన్‌కో పవర్ ప్రాజెక్ట్‌ను అప్ గ్రేడ్ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు వలే నిద్రపోతున్నదని అన్నారు. ఓట్ల కోసం హైదరాబాద్‌లో గోదావరి నీళ్లను ఇంటింటికి ఉచితంగా అందించే ముఖ్యమంత్రి రామగుండానికి ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో దొరికే ఇసుక, పవర్ ప్రాజెక్ట్‌ల నుంచి వచ్చే బూడిదను అమ్ముకునే సోయి తప్ప ఈ ప్రాంత అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేని ఎమ్మెల్యే రామగుండానికి అవసరమా అని ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్యోగాల పేరుతో యువకుల దగ్గర డబ్బులు వసూలు చేసి ఉద్యోగాలు ఇప్పించకుండా మోసం చేసిన ఎమ్మెల్యే తీరు చాలా దుర్మార్గమని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల సమస్యలు పరిష్కారమై తెలంగాణ ఆకాంక్షలు నెరవేరుతాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రామగుండంలో గెలిపిస్తే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని ఆయన అన్నారు.



# తాళాలు లేవని లక్ష్మణ్ కుమార్ హైకోర్టులో పిటిషన్

- విచారణకు ఆదేశించిన హైకోర్టు - జెఎన్టీయూ కళాశాలలో విచారణ
- విచారణలో పాల్గొన్న ముగ్గురు కలెక్టర్లు





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తాళాలు లేకపోవడం వల్ల స్ట్రాంగ్ రూం తెరవకపోవడంపై హైకోర్టులో అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పిటిషన్ వేశాడు. దీంతో హైకోర్టు ఎన్నికల కమిషన్ స్ట్రాంగ్ రూమ్ తాళాలు మాయమవడంపై ఎన్నికల అధికారితో పాటు పాత కలెక్టర్లను అధికారులను విచారించాలని ఆదేశించిది. సోమవారం కొండగట్టు సమీపంలోని జెఎన్టీయూ కాలేజిలో కేంద్ర ఎన్నికల అధికారి ముగ్గురు కలెక్టర్లను అధికారులను విచారించారు. కాగా విఆర్‌కె కళాశాల స్ట్రాంగ్ రూం వద్ద జరిగిన విషయాన్నంతా వ్రాతపూర్వకంగా కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ కోర్టుకు సమర్పించడం జరిగింది. తాళాలు మాయమవ్వడంపై హైకోర్టు ఆగ్రహించి స్ట్రాంగ్ రూం తాళాలు లేకపోవడం పైన పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా చీఫ్ ఎలక్షన్ కమిషన్‌ను హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఢిల్లీ నుండి అధికారుల బృందాన్ని జగిత్యాలకు పంపించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ అవినాష్‌కుమార్, సెక్రటరీ మధుసూదన్ గుప్తా, అండర్ సెక్రెటరీ సంజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ రవికుమార్‌లతో కూడిన అధికారుల బృందం ఈనెల 17 సోమవారం జెఎన్టీయు యూనివర్సిటీ కాలేజి (నాచుపల్లి, కొడిమ్యాల మండలం)లో మధ్యాహ్నం 12 గంటలకు విచారణ ప్రాంరంభించడం జరిగింది. ఈ విచారణకు ఎన్నికల సమయంలో పనిచేసిన కలెక్టర్ శరత్, తరువాత వచ్చిన కలెక్టర్ రవి, ప్రస్తుత కలెక్టర్ యాస్మిన్ బాషలను విచారణకు హాజరు కావాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయడంతో వారు విచారణకు హాజరైయ్యారు. వారితో పాటు అప్పటి అడిషనల్ కలెక్టర్లుగా పనిచేసిన అరుణశ్రీ, రాజేశం, ఎన్నికల రిటర్నింగ్ అధికారి బిక్షపతిలు కూడా ఎన్నికల అధికారుల బృందం ముందు విచారణకు హాజరయ్యారు. ఎన్నికల కమిషన్ అధికారులు రాత్రి వరకు స్ట్రాంగ్ రూమ్ తాళాలు లేకపోవడం విషయమై సుమారు 40 మంది అధికారులను విచారించి నివేదికలు తయారుచేసి హైకోర్టులో సమర్పించనున్నారు. ఈ విచారణకు జిల్లా అధికారులకు తప్పా ఇతరులను ఎవరిని అనుమతించలేదు. ఈ సందర్భంగా విఆర్‌కె కళాశాల స్ట్రాంగ్ రూం వద్ద జరిగిన విషయమంత వ్రాత పూర్వకంగా ఎన్నికల కమిషన్ అధికారులను నివేదించడానికి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జెఎన్టీయు యూనివర్సిటీ కాలేజి వద్దకు చేరుకొని ఎన్నికల అధికారులను కలిసేందుకు అనుమతి కోరడం జరిగింది. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ విఆర్‌కె కళాశాలలో భద్రపరిచిన ఎన్నికల పత్రాలు ఈవీఎంలకు సంబంధించి రూముల యొక్క తాళపు చెవులు పోవడం మంత్రి కొప్పుల ఈశ్వర్ బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేయాలని పేర్కొన్నారు. కోర్టుపై నాకు పూర్తి నమ్మకం ఉందని నాకు న్యాయం జరిగే వరకు పోరాడుతానని పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

మొదటి పేజి తరువాయి...

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి సత్వరమే ప్రజా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణతో కలిసి ప్రజల నుంచి అర్జిలను స్వీకరించారు. మొత్తం 39 అర్జిలు రాగా, రెవెన్యూ సంబంధించినవి 25 కాగా, మిగతా 14 ఆర్జీలు వివిధ శాఖలకు చెందనవి ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలోజిల్లా అధికారులు, ప్రజలు తదితరులున్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మన ఊరు మన బడి దేశానికి ఆదర్శం - రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్



**పెగడపల్లి, ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం, మన ఊరు మన బడి దేశానికి ఆదర్శం అని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంతో పాటు నామాపూర్, ఆరవెల్లి, మద్దులపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులు, వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. మద్దులపల్లిలో మన ఊరు మన బడిలో భాగంగా రూ.32 లక్షలతో నిర్మించిన ఆదనపు తరగతి గదులు, రూ.39 లక్షలతో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకులను ప్రారంభించారు. ఆరవెల్లి గ్రామంలో ఆరవెల్లి నుండి బతికపల్లి వరకు రోడ్డు పనులను ప్రారంభించారు. పెగడపల్లిలో సహకార సంఘం అధ్వర్యంలో నిర్వహించన్ను వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నామాపూర్ గ్రామంలో ఐకేపీ వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న రాష్ట్ర తెలంగాణ రాష్ట్రం అన్నారు. పేద ప్రజల కోసం కళ్యాణ లక్ష్మీ, షాది మూబారక్, ఆసరా పెన్షన్, రైతుల కోసం రైతు బంధు, రైతు భీమా పథకాలు ఆమలు చేస్తూ అన్ని వర్గాల అభివృద్దికి కృషి చేస్తున్న ప్రభుత్వం అన్నారు. వచ్చే ఎన్నికలలో మంచి పథకాలు ఆమలు చేస్తున్న పార్టీని ఓటర్లు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ లోక నిర్మల మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, నంచర్ల సింగల్‌విండొ చైర్మన్ మంత్రి వేణుగోపాల్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, సర్పంచ్‌లు ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, మేరుగు శ్రీనివాస్, గుర్రం అనూష, ఉప్పులంచ లక్ష్మణ్, ఎంపిటిసీ సభ్యులు రజిత రమణాకర్, గుర్రం స్వాతి తిరుపతి రెడ్డి, మీసాల గంగారెడ్డి, పెగడపల్లి సహకార సంఘం ఉపాధ్యక్షులు రాజశేఖర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, యూత్ విభాగం అధ్యక్షులు సోల్లేటి సంతోష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ షకీల్, డైరెక్టర్లు మడిగల తిరుపతి, వెల్మ సత్యనారయణ రెడ్డి,పలుమారు విజయ్‌యాదవ్, తడగొండ సాగర్, పద్మ, నాయకులు కర్ణాకర్ రావు, రాజేశ్వర్ రావు, బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఇరుగురాల అజేయ్, జేరిపోతుల శ్రీనివాస్, కంబల్ల తిరుపతి, అధికారులు తహసీల్దార్ క్రిష్ణ చైతన్య, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేంధర్, ఎంఈవో శ్రీనివాస్, సిఈవో తడకమడ్ల గోపాల్ రెడ్డి,ఎపీయం సమత తదితరులు పాల్గొన్నారు.

# సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్-2023లో ప్రతిభ కనబరిచిన జ్యోతి విద్యార్థులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన విద్యార్థులు సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన 30వ స్టేట్ లెవెల్ ఒలింపియాడ్,సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డ్సు-2023లో ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతీ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రతిభ పురస్కారానికి ముఖ్య అతిథిగా హాజరైన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన సందేశం ఇచ్చారు.9వ తరగతికి చెందిన డి.సాయిమనోజ్ఞ రాష్ట్ర స్థాయిలో 2వ స్థానం,10 తరగతికి చెందిన ఎస్.పావని జిల్లా స్థాయిలో మొదటి స్థానం,7వ తరగతికి చెందిన,బి.నిఖిలేష్ జిల్లా స్థాయిలో 2వ స్థానం,3వ తరగతికి చెందిన ఎస్.శ్రీపాద వల్లభ జిల్లా స్థాయి 2వ స్థానం పొందారు.వీరిని సూచిర్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ వై.కిరణ్,సినీనటుడు అడివి శేష్ జ్ఞాపిక,ప్రశంస పత్రంతో అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్‌రావు,శ్రీ ధర్‌రావు, మౌనిక రావు,అత్యంత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అజిత, రజిత, సుమన్‌రావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దించాలి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టేందుకే ప్రజా చైతన్య యాత్ర
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. బిజెపి హటావో... దేశ్ కో బచావో అనే విధానంతో పల్లె పల్లెకు సిపిఐ ప్రజల వద్దకు సిపిఐ ప్రజా చైతన్య యాత్ర ఆదివారం రాత్రి జమ్మికుంట కు చేరుకుంది. యాత్రకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంజాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో బిజెపి రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల పూర్తిగా కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతూ వాటిని నిర్వీర్యం చేయడానికి కుట్ర చేస్తున్నారని వాటిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రజల అందరిపై ఉందన్నారు. ఎన్నికల హామీలను అమలు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజల తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. గ్యాస్, పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్య ప్రజల మధ్య నడ్డి విరిచిందన్నారు. పేద ప్రజల కోసం సిపిఐ ఎల్లప్పుడు పోరాడుతుందన్నారు. కొన్ని శక్తులు రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నాయని రాజ్యాంగ పరిరక్షణ కోసం మనందరం కలిసికట్టుగా పోరాడిల్సిన అవసరం ఉందన్నారు. కళాకారులు ఆటపాటలతో ఉర్రుతలుగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంజాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శులు మర్రి వెంకట స్వామి, మంద పవన్, గుంటి వేణు, తాండ్ర సదానందం, వెన్నం సురేష్, గండ్ర సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పశువైద్య కళాశాల విద్యార్థినీకి 2స్వర్ణ పతకాలు



**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని పివి.నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయ 4వ స్నాతకోత్సంలో కోరుట్ల పశువైద్య కళాశాలకు చెందిన విద్యార్థినీ డాక్టర్ అన్నపురెడ్డి ప్రవళిక బీవీఎస్‌సీ, ఏహెచ్ రెండు విభాగాల్లో స్వర్ణ పతకాలను సాధించారు. పివి.నర్సింహారావు విశ్వ విద్యాలయ వైస్ చాన్సిలర్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, రాజస్థాన్ వెటర్నరీ విశ్వవిద్యాలయ వైస్ చాన్సిలర్ సతీస్‌కుమార్ గార్గల చేతుల మీదుగా అందుకున్నారు. పివి.నర్సింహారావు విశ్వవిద్యాలయంలోని ఉత్తమ విద్యార్థినీకి ఇచ్చే దిశ బంగారు పతకం, వెటర్నరీ డిగ్రీలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఇండియన ఇమ్యూనిలాజికల్స్ వారు ఈ పతకాలను అందజేశారు. తల్లిదండ్రుల, ప్రొఫెసర్ల ప్రోత్సహంతోనే తాను ఈ స్వర్ణపతకాలను గెలుచుకున్నానని విద్యార్థినీ ప్రవళిక అన్నారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థినీని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ టి.మాధవరావు, ఆఫీసర్ ఇంచార్జీ ఆఫ్ అకాడమిక్ మేటర్ డాక్టర్ జిఎస్ఎస్.మూర్తి, ఆఫీసర్ ఇంచార్జీ స్టూడెంట్ ఆక్టివిటీస్ డాక్టర్ కే.లక్ష్మీ, కళా శాల ప్రొఫెసర్స్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందించి, హర్ష ం వ్యక్తం చేశారు.

# జాతీయ స్థాయిలో పంచాయతీ అవార్డు అందుకున్న సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీ

- క్లీన్ అండ్ గ్రీన్ గ్రామ పంచాయతీ విభాగంలో 3వ స్థానంలో నిలిచిన గ్రామం
- ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో ప్రశంసా పత్రం, 50లక్షల నగదు బహుమతి అందజేత



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా మరో ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డును స్వీకరించింది. క్లీన్ అండ్ గ్రీన్ గ్రామ పంచాయతీ విభాగంలో ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీ జాతీయ స్థాయిలో 3వ స్థానంలో నిలిచి అవార్డును సాధించింది. సోమవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జాతీయ పంచాయతీ అవార్డు ప్రధానోత్సవంలో భాగంగా పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీ క్లీన్ అండ్ గ్రీన విభాగంలో జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో నిలిచి సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, పంచాయతీ కార్యదర్శి వినోద్ కృష్ణలతో కలిసి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చేతుల మీదుగా షీల్డ్, ప్రశంసా పత్రం, 50లక్షల రూపాయల క్యాష్ అవార్డును స్వీకరించారు. ఈ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమీషనర్ హన్మంత రావు, డిప్యూటీ కమీషనర్‌లు, జిల్లా పంచాయతీ అధికారి వి.చంద్రమౌళి, మండల పంచాయతీ అధికారి వెన్నపు రెడ్డి అనిల్ రెడ్డి, ఈ పంచాయతీ ప్రాజెక్ట్ మెనేజర్ ఎస్‌పిఎం రాజయ్య, ఈపంచాయతీ ఆపరేటర్ సుంక శ్రీకాంత్ తదితరులున్నారు.

# రాములోరి హుండీ ఆదాయం రూ.21,28,150

**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం కరీంనగర్ జిల్లా దేవాదాయ శాఖ, ఆలయ ఈవో పర్యవేక్షణలో మార్చి 04 నుండి ఏప్రిల్ 17 వరకు 34 హుండీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా రూ.21,28,150 వచ్చిందని, అలాగే మిశ్రమ బంగారం 18 గ్రాములు, మిశ్రమ వెండి 320 గ్రాములు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా దేవాదాయ శాఖ నుండి పి. సత్యనారాయణ, ఆలయ ఈవో కందుల సుధాకర్, గ్రామ సర్పంచ్ కె.శ్రీలత, ఉపసర్పంచ్ తిరుపతి, శ్రీరామ సేవాసమితి సభ్యులు, కల్కి సేవాసమితి సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ప్రభాత వార్త:** మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజన్ మాసం పురస్కరించుకుని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఇంటి వద్ద ముస్లీం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ముస్లీం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల వర్గాల ప్రజలను సమానంగా చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్లు, ఎంపిపి దొడ్డె మమత ప్రసాద్, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, ముస్లీం మైనార్టీ నాయకులు, ముస్లీం సోదరులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తమను రెగ్యులరైజ్ చేయకుంటే సమ్మెకు వెళతాం

### -జూనియర్ పంచాయితీ కార్యదర్శులు

**ప్రభాతవార్త, ఇల్లందకుంటః**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమ రెగ్యులరైజ్‌తో పాటు తమ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు వెళతామని ఇన్‌చార్జ్ ఎంపిడీవో వెంకటేశ్వర్లుకు సోమవారం సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతీ అభివృద్ధి కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో అభివృద్ధి చేస్తూ, గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దడంలో ప్రతీ కార్యదర్శి ఎంతో క్రియాశీలకంగా పనిచేశాడని గుర్తుచేశారు. తాము 2019 ఏప్రిల్ 12న ఉద్యోగంలో చేరామని మూడు సంవత్సరాల కాంట్రాక్ట్ పూర్తయిన తరువాత రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలుపూర్తయ్యిందని, గత సంవత్సరంలోనే తమను రెగ్యులరైజ్ చేయాల్సి ఉన్నప్పటికి అప్పుడు తమ జీతాలు పెంచి ఒక సంవత్సరం తమ ప్రొబేషన్ పీరియడ్‌ను పెంచారని, అది కూడా పూర్తయిందని అయినా ఇంతవరకు తమ రెగ్యులరైజ్ విషయంలో ప్రభుత్వం నుండి ఎలాంటి ఉత్తర్వులు రానందున టిపిఎస్ఎఫ్



రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మెకు వెళ్లుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. అనంతరం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పంచాయితీ కార్యదర్శులు దసారపు అంకుస్, ఇంగ్లే రాజు, జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీతంపేటలో కంటివెలుగు శిబిరం ప్రారంభం



**ప్రభాతవార్త, ఇల్లందకుంటః**
ఇల్లందకుంట మండల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం సీతంపేట గ్రామంలో నిర్వహించిన కంటివెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మూడెత్తుల వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జ్ఞానేంద్రియాలలో అతి ముఖ్యమైనది కళ్లు అని, చూపు లేకుండా మనుగడను సాగించడం చాల కష్టమని, అలాంటి కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవడం తప్పనిసరి కావున ముఖ్యమంత్రి కేసిఆర్ సదుద్దేశ్యంతో చేపట్టిన కంటివెలుగు శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలోని వైద్య బృందం గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో మొత్తం 129 మందికి పరీక్షలు నిర్వహించి 61 మందికి అద్దాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివిజ, హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, డీఈవో రవికిరణ్, పంచాయితి కార్యదర్శి ఎల్.కిషన్, హెల్త్ అసిస్టెంట్ జి.రవీంద్రనాథ్, ఆప్టోమెస్టిక్ రాజు, ఏఎన్ఎంలు రాజశ్రీ, అరుణ, ఆశాలు భాగ్యలక్ష్మీ, శ్రీలత, స్రవంతి, ఎంపిటిసి, గ్రామ పంచాయితీ పాలకమండలి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గులాబీ జెండా ఎగిరేందుకు సమష్టి కృషి అవసరం

### - పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**
తెలంగాణలో మళ్లీ గులాబీ జెండా ఎగిరేందుకు సమష్టి కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పెద్దపల్లి మండలం పెద్దబొంకూరు గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్తూ పార్టీని మరింత బలపరచాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఆ దిశగా పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించడమే కాకుండా, దేశ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అనంత రెడ్డి, కన్వీనర్ మేకల లక్ష్మణ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, బిసి సెల్ ధర్మపురి, ఎస్సీ సెల్ నర్సింగం, చిప్ప భాస్కర్, సర్పంచ్ మానస సంపత్, మాజీ సర్పంచ్ సరోత్తం రెడ్డి, ఉప సర్పంచ కల్వల సంపత్, లక్ష్మిరాజ్యం, రాజేశం, రాయమల్లు, లచ్చయ్య, బీమయ్య, తిరుపతి, సమ్మయ్య, శ్రీనివాస్, జంపయ్య, బూర్ల రవి, స్వామి తదితరులున్నారు.



# టిఎస్‌టిడిసి చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన దొంత రమేష్

**హుజూరాబాద్, ప్రభాతవార్త ః**
తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా పదవీ భాద్యతలు చేపట్టిన గెల్లు శ్రీనివాస్‌ను సోమవారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం తెలంగాణ ప్రభుత్వ మాజీ అనుసంధాన అధికారి దొంత రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్‌కు పుష్ప గుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## పర్లపల్లి ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



పర్లపల్లిలో ఎంపిటిసి ముప్పిడి సంపత్ రెడ్డి, ఉప సర్పంచ్ సుద్దాల రాజేష్ ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటి సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు మాదాడి నరసింహా రెడ్డి, ముప్పిడి హర్షవర్ధన్ రెడ్డి, కరివేద సింగారెడ్డి, రాప రాజు, అంకతి వంశీ, కనకం రాములు, యాదగిరి, కొత్త వెంకటేశ్వర్లు, రాజిరెడ్డి, హరీష్, శ్రీనివాస్, మహేష్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యయత్నం చేసిన బాధితురాలుని పరామర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన మహిళ చెల్పూర్ సర్పంచ్ వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించి జమ్మికుంటలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెను సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.... చెల్పూర్ సర్పంచ్ మహేందర్ గౌడ్ ఒక వితంతు ముస్లీం మహిళాను వేధింపులకు గురి చేయగా మానసికంగా కృంగిపోయిన మహిళా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగిందని ఆమె ఆవేదన వర్ణనాతీతం అని అన్నారు. 14 సంవత్సరాలుగా చెల్పూర్‌లో చికెన్ సెంటర్ నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్న మహిళ పట్ల కావాలని ఆమెను సర్పంచ్ ఉపాధీ లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ఇబ్బందులకు గురి చేయగా ఆమె ఆత్మహత్యయత్నం చేసుకుందని ప్రస్తుతం జమ్మికుంటలోని సప్తగిరి హస్పటల్‌లో చికిత్స పొందుతుందని ఆయన అన్నారు. బిజెపి నాయకుడు మహేందర్ గౌడ్ చేసిన నిర్వాకానికి ఇప్పుడు ఆమె ప్రాణం మీదికి తెచ్చుకుందని ఆమెకు ఏమైనా జరిగితే ఆ కుటుంబానికి దిక్కెవరు అని ఎమ్మెల్సీ అన్నారు ఆమెకు మేము అండగా ఉంటామని, ఎలాంటి అఘాయిత్యం చేసుకోవద్దని ధైర్యం చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సినీ ఫక్కీలో చోరీ..

### మహిళ మెడలోంచి రెండున్నర తులాల బంగారం అపహరణ

**కోరుట్ల, ప్రభాతవార్త**
పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలో సినీ ఫక్కీలో ఓ మహిళ మెడలోంచి రెండున్నర తులాల బంగారు చైన్‌ను గుర్తు తెలియిన దుండుగుడు అపహరించుకువెళ్లారు. బాధితురాలు కట్లెకుంట ప్రమీల వివరాల ప్రకారం తన కాలుకు శస్త్ర చికిత్స జరిగిందని, తన కొడుకు బయటకు వెళ్లగా తాను ఇంట్లో ఒంటరిగా ఉన్న విషయాన్ని గమనించి ఓ గుర్తు తెలియని వ్యక్తి మొఖానికి మంకీ క్యాప్ వేసుకొని వచ్చి తన మెడలోంచి సుమారు రెండున్నర తులాల బంగారు అభరణాన్ని అపహరించకు వెళ్లాడని వివరించారు. విషయం తెలిసిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితురాలు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# వాహనాల కొనుగోలులో అవకతవకలపై విచారణ కోరుతూ నిరాహార దీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.




రామగుండం నగర పాలక సంస్థలో వాహనాల కొనుగోలులో జరిగిన అవకతవకలపై విచారణ కోరుతూ ఎఐవైఎఫ్ నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ టి జంక్షన్ వద్ద సోమవారం ఒక రోజు నిరాహార దీక్షను చేపట్టారు. దీక్షలో కూర్చున్న వారికి ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కపూరి సూర్య పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ అవకత వకల్లో టిఎస్ అగ్రోస్, ఎస్‌డిసి టెక్నాలజీస్‌పై క్రిమినల్, చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్‌డిఎస్ టెక్నాలజీస్‌ని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. నగర పాలక సంస్థలో వాహనాల కొనుగోలులో ఇంత అవినీతికి పాల్పడిన అధికారులపై కానీ, మధ్యవర్తిత్వం వహించిన టిఎస్ అగ్రోస్, ఎస్‌డిఎస్ టెక్నాలజీస్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల నిరసిస్తూ ఈ దీక్ష చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికైనా అదికారులపై చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన నిద్ర చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సాదుల శివ, ఆసాల నవీన్, రణవేణి సుధీర్ కుమార్, భూసారపు రాజ్‌కుమార్, గోషిక పవన్, వినయ్, సాయి కిరణ్, శ్రీకాంత్, వేణు, అంజి తదితరులున్నారు.

# డిప్లమా కోర్సులో ప్రవేశం కోసం అనాథ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మే 9 లోపు అర్హత పరీక్ష లేకుండా శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ టెక్నికల్ శిక్షణా సంస్థలో డిప్లమా కోర్సులో ప్రవేశం కోసం అనాథ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థ హైదరాబాద్‌లో పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులకు 2023-24 విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతి పూర్తి చేసిన తల్లిదండ్రులను కోల్పోయి అనాథ బాలికలు, తల్లి గానీ, తండ్రిని కోల్పోయిన బాలికలు (పాక్షిక అనాథ), నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, 3 సంవత్సరాల పాటు డిప్లమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తి, అర్హత గల బాలికలు కుల, ఆదాయ (అనాథ బాలికలకు అవసరం లేదు), మరణ ధ్రువీకరణ పత్రాలు (అనాథ బాలికలకు మాత్రమే), బోనఫైడ్, స్టడీ సర్టిఫికేట్, రెండు పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో దరఖాస్తు ఫారంనకు సంబంధిత ధ్రువ పత్రాలను జత చేసి పెద్దపల్లిలోని శ్రీనివాస థియేటర్ ఎదురుగా గల బాల రక్షా భవన్ కార్యాలయంలో మే 9వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9032427241 నెంబర్‌కు సంప్రదించాలని జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అగ్ని ప్రమాదాల నివారణకు పకడ్బందీగా చర్యలు

**- పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అగ్ని ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 4వ రోజు అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, అగ్ని ప్రమాదాల సమయంలో నియంత్రణకు చేయాల్సిన కార్యచరణపై జిల్లాలోని ఆదిత్య టవర్స్‌లో అవగాహన కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి మాట్లాడుతూ అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా 4వ రోజు పెద్దపల్లి పట్టణంలోని శంకర్ గంజ్‌లో గల ఆదిత్య టవర్స్‌లో నివాముంటున్న వారికి అగ్ని ప్రమాదాలు సంభవించేందుకు గల కారణాలు, సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తూ చైతన్య పరచడం జరిగిందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ప్రధాన అగ్నిమాపకుడు ఎండి.సిరాజుద్దీన్, వాహన చోదకుడు పి.చంద్రయ్య, అగ్నిమాపకుడు బి.శ్రావణ్ కుమార్, పి.నరేందర్ తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సుతిలి కుంభకోణంపై విచారణ జరపాలి

**- కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన డిసిసి ప్రతినిధి ఇనుముల**

మంథని - ప్రభాతవార్త



మంథని సింగిల్‌విండో సొసైటీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత మూడు సంవత్సరాలుగా సుతిలి కొనుగోలు పేరుతో కోట్లాది రూపాయల కుంభకోణం జరిగిందని దీనిపైన సమగ్ర విచారణ జరిపించాలని అదేవిధంగా ప్రతి సీజన్‌లో జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వమే సుతిలి సరఫరా చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణకు ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ వినతి పత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం సివిల్‌సప్లై శాఖ ఆధ్వర్యంలో గన్నీ సంచులు సరఫరా చేసేవిధంగానే సుతిలి కూడ సరఫరా చేస్తే అవినీతి తగ్గుతుందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సివిల్‌సప్లై శాఖ నుండి గన్నీ సంచులు సరఫరా చేస్తుండగా వాటిని కుట్టడానికి మాత్రం ఆయా కొనుగోలు కేంద్రాల వారు సుతిలిని కొనుగోలు చేస్తున్నారు. ప్రతి ఖరీఫ్, రబీ సీజన్‌లో సహకార శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత మూడు సంవత్సరాల్లో సుతిలి దారాలపేరుతో ప్రతి సీజన్‌లో రూ.15లక్షల నుండి రూ.20లక్షల వరకు ఖర్చుచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాగా ఈ సుతులి కొనుగోలలో గత మూడు సీజన్‌లో కలిపి కొట్లాదిరూపాయల కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సుతిలి కొనుగోలులో జరిగిన కుంభకోణం పై సమగ్రంగా విచారణ జరిపించాలని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు.

# ముస్లిం మైనారిటీలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ముస్లిం మైనారిటీలకు సంక్షేమానికి, అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. 21వ వార్డులో రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం ముస్లిం సోదర సోదరీమణులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన నూతన బట్టలను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నజ్మీన్ సుల్తానా మోబిన్, తహశీల్దార్ వెంకట లక్ష్మి, కౌన్సిలర్లు లైశెట్టి బిక్షపతి, ఫాహీదా సుల్తానా సాబీర్ కాన్, కో ఆప్షన్ ఫహీం, జిల్లా మైనారిటీ అధికారి, మున్సిపల్ సిబ్బంది, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు తదితరులున్నారు.






# వేసవిలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వేసవి కాలం దృష్ట్యా ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని వకీలుపల్లి గనిలో ఉద్యోగులకు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ సోమవారం వివరించారు. తీవ్ర ఎండ ఉన్న సమయంలో ప్రయాణించవద్దని, బయటకు వెళ్లకూడదని, ఒకవేళ బయటకు వెళ్తే తలకు హెల్మెట్, కాటన్ క్లాత్, రూమాలు ధరించాలని, రంజాన్‌లోని చల్లటి నీటిని మాత్రమే తాగాలని, శరీరంలో డీ హైడ్రేట్ కాకుండా చూసుకోవాలని, వేసవిలో దొరికే కీర దోష, పుచ్చకాయ, కొబ్బరి నీళ్లు తాగాలని సూచించారు. ఇండ్లలో కూలర్స్, ఎసిలు వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గని మెనేజర్ పి.రవి కిరణ్, డబ్ల్యూఓ ఓంకారి బాబు, ఎస్ఓ రాంకుమార్, అధికారులు మల్లికార్జున్ తదితరులున్నారు.

# ఓసిపిలలో పని వేళలు మార్చాలని అధికారులకు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి వ్యాప్తంగా అన్ని ఓపెన్ కాస్టులలో ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని పని వేళలు మార్చాలని, ఉత్పత్తి సాధించిన కార్మికులకు ఐదు గ్రాముల గోల్డ్ కాయిన్ ఇవ్వాలని కోరుతూ సోమవారం ఓసిపి 5 ప్రాజెక్ట్ మెనేజర్‌కు ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి అందించిన వారిలో యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, నాయకులు రంగు శ్రీనివాస్, మాదన మహేష్, చెప్యాల మహేందర్ రావు, గోవింద రాజు, చీకటి అంజయ్య, ఎవిఎస్ ప్రకాష్ తదితరులున్నారు.

# ఎలక్ట్రికల్ సేఫ్టీ మేజర్స్‌పై శిక్షణ తరగతులు ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2లోని ఎస్ఎంటిసిలో రామగుండం రీజియన్‌లోని ఓపెన్‌కాస్ట్, డిపార్ట్‌మెంట్ల నుంచి 30 మంది ఎలక్ట్రీషియన్‌లను ఎంపిక చేసి వారికి ఎలక్ట్రికల్ సేఫ్టీ మేజర్స్‌పై సోమవారం నుంచి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా జిఎం సేఫ్టీ కార్పొరేట్ కె.గురవయ్య హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో అఫీషియేట్ జిఎం కె.శ్రీనివాస్ రెడ్డి, ఎఎస్ఓ బి.రవీందర్, డిజిఎం సిమ్‌టార్స్ ఎకెకె శర్మ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న తదితరులున్నారు. ఈ సందర్భంగా జిఎం సేఫ్టీ కార్పొరేట్ కె.గురవయ్య మాట్లాడుతూ ఎలక్ట్రిషియన్‌లు నిర్వహించాల్సిన బాధ్యతలు, రక్షణా సూత్రాలను, ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.

# ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

**పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి**

**ఫిర్యాదులకు న్యాయం జరిగేలా కృషి చేయాలి**

**డయల్ 100 కాల్స్‌కి తక్షణమే స్పందించి వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవాలి**

**జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ సోమవారం ఆకస్మికంగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు. వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24న7 గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన కాలనీల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. జగిత్యాల పట్టణ పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. టౌన్ పరిసరాలు ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. పట్టణ పరిధిలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం జరగకుండా చూసుకోవాలని ట్రాఫిక్ సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ సిగ్నల్స్, ఇతర జంక్షన్ల దగ్గర లైన్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్, టౌన్ సిబ్బంది అందరూ డ్రంక్ డ్రైవ్ చేసే వారిపై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. డిఎస్పీ ప్రకాష్, టౌన్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, ఎస్సైలు రహీం, సందీప్, ట్రాఫిక్ ఎస్ఐ రాము, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బిరుదు గట్టయ్య సోదరుడు బిరుదు ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఆయన సంస్మరణ సభ సోమవారం నిర్వహించగా, కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి హాజరయ్యారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. నేత్ర దానం చేసినందుకు కుటుంబ సభ్యులను అభినందించారు. ఆయన వెంట బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, మారం శ్రీనివాస్ రెడ్డి, మూగ మల్లేష్, బిరుదు రాజయ్య, చీదురాల మధూకర్ రెడ్డి, బొడ్డు సారయ్య, మోతూకూరి స్వామి, మూగ మధునయ్య, మారం శంకర్ తదితరులున్నారు.

## టిఎస్ టిడిసి చైర్మన్ గెల్లుకి శుభాకాంక్షలు తెలిపిన దొంత రమేష్

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ని హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం తిరుమల తిరుపతి దేవస్థాన తెలంగాణ ప్రభుత్వ మాజీ అనుసంధాన అధికారి భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకుడు దొంత రమేష్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దొంత రమేష్ మాట్లాడుతూ.... తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ శాఖ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ టూరిజం అద్భుతంగా అభివృద్ధి చెందాలని, చెందుతుందని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మంత్రిని పరామర్శించిన ఎమ్మెల్యే సుంకె



చొప్పదండి ప్రభాతవార్త:

రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, పౌరసరఫరాల శాఖమంత్రి గంగుల కమలాకర్‌ను చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ మంత్రి నివాసంలో పరామర్శించారు. ఈ మేరకు చెర్లభూత్కుర్ గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో వేదిక కుప్ప కూలడంతో మంత్రి ఎడమకాలికి గాయం కాగా ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెల్సుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ని ప్రార్థించారు.

## మహిళలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:



మహిళలకు పలువురు కార్మికులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ మేరకు పట్టణంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో అగ్నిమాపక వారాతోత్స వాలలో బాగంగా న్యాక్ ద్వారా శిక్షణ పొందుతున్న మహిళలకు, పలువురు కార్మికులకు, సిబ్బందికి ఎల్‌పిజి అగ్ని ప్రమాదం పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలను అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు. ప్రమాదవశాత్తు సిలెండర్ నుండి మంటలు వస్తే ఏ విధంగా ఆర్పివేయాలనే విషయంపై అగ్ని మాపక సిబ్బంది వారికి ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఅగ్నిమాపక సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బ్లాక్ పంచాయతీ అవార్డుల్లో 2వ స్థానంలో తిమ్మాపూర్

**-ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో ప్రశంసా పత్రంతో పాటు**

**1.75కోట్ల క్యాష్ అవార్డ్ అందజేత**

కరీంనగర్ ప్రభాతవార్త:




నానాజీ దేశముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డులో 9 విభాగాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు తిమ్మాపూర్ మండలం జాతీయ స్థాయి బ్లాక్ పంచాయతీలో రెండవ బహుమతిని సాధించింది. సోమవారం న్యూ ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో కేంద్ర ప్రభుత్వం జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలానికి జాతీయస్థాయి బ్లాక్ పంచాయతీలో రెండవ స్థానంలో నిలిచింది. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మత్త్రి గిరిరాజ్‌సింగ్ చేతుల మీదుగా షీల్డ్, ప్రశంసా పత్రం, రూ.1.75కోట్ల క్యాష్ అవార్డును తిమ్మాపూర్ ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపీడీఓ రవీందర్‌రెడ్డి స్వీకరించడం జరిగింది. ఈ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబల్లి దయాకర్‌రావు, ప్రిన్సిపాల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి హోప్ ఫౌండేషన్ చేయూత



ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన ఇటీవల గుండెపోటుతో మరణించిన మ్యాకల సదయ్య కుటుంబానికి హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పూసల తిరుపతి దాతల సహకారంతో 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అలాగే 2500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. సదయ్యకు నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు సుదర్శన్, నల్ల శివ, శ్రీధర్, మ్యాకల శంకర్ తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు హోప్ ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎఫ్‌డిపి ప్రోగ్రాం

తిమ్మాపూర్, ప్రభాత వార్త: తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో వారం రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ను శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఖాజా జియోద్దీన్ ఈ ప్రోగ్రాంకు విచ్చేసిన ముఖ్య అతిథి గంగా ప్రసాద్, ఎడ్యునెట్ కంపెనీ నుండి విచ్చేసిన రిసోర్స్ పర్సన్ యోగేష్ రాజును పరిచయం చేస్తూ పైథాన్ ప్రోగ్రామింగ్ అనే అంశంపై క్లుప్తంగా సమగ్ర విజ్ఞానాన్ని మనకు అందజేస్తారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంటేశ్వర్లు మాట్లాడుతూ.. రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసిన యోగేష్ రాజ్ పైథాన్ ప్రోగ్రాం ప్రాముఖ్యత ను, వాటి వినియోగం గురించి తెలియజేస్తారని, వాటిని మీరు సద్వినియోగ పరచుకోవాలని అధ్యాపకులను కోరారు. ఈ వారం రోజుల ఎఫ్‌డిపి ప్రోగ్రాంలో అధ్యాపకులు, విద్యార్థులు అందరూ క్రమం తప్పకుండా పాల్గొనాలని తెలిపారు. అటు తర్వాత ఎడ్యునెట్ కంపెనీ నుండి విచ్చేసిన యోగేష్ రాజు పైథాన్ ప్రోగ్రాం యొక్క బేసిక్స్ ను పైథాన్ కోడింగ్, కంప్యూటర్ రంగంలో ఉన్న ప్రపంచ సమస్యల పరిష్కారాలకు కూడా ఈ పైథాన్ ప్రోగ్రాం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. అంతేకాకుండా పైథాన్ ప్రోగ్రాం లాంగ్వేజ్ గురించి డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, వెబ్ డెవలప్‌మెంట్ లోనే కాకుండా మేషిన్ లెర్నింగ్ కి కూడా చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ప్రోగ్రాం కి ముఖ్య అతిథిగా విచ్చేసిన టాస్క్ డిస్టిక్ మేనేజర్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ.... ఈ ఎఫ్‌డిపి ప్రోగ్రాంలో రిసోర్స్ పర్సన్ వివరించిన అంశాలను అన్నింటిని క్లుప్తంగా అవగాహన చేసుకోవాలని అధ్యాపకులను కోరారు. అంతేకాకుండా ఈ పైథాన్ ప్రోగ్రాంయొక్క కోర్సులో నైపుణ్యం కలిగి ఉంటే 100 శాతం ఉద్యోగ అవకాశాలు కలిగి ఉందురని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.




# సమాజానికి విద్యార్థుల పాత్ర మహోన్నతమైనది




మల్యాల, ప్రభాత వార్త: సమాజ అభివృద్ధికి విద్యార్థుల పాత్ర కీలకమని, విద్యార్థులకు అన్ని విధాల సహకారం అందిస్తే, వారు ఉత్తమంగా అభివృద్ధి చెంది సమాజ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు లభిస్తుందని జిల్లా గవర్నర్ లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ లయన్ ఆర్ నారాయణ రెడ్డి, ఆల్ఫోర్స్ విద్యా సంస్థలో లయన్స్ క్లబ్ శాతవాహన, ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. కార్మికులు పారిశ్రామిక రంగం అభివృద్ధి ఎంతో కృషి చేస్తారని అలాగే విద్యార్థులు ఎల్లప్పుడూ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని కాలానుకునంగా మార్కులతో అగ్రగామిగా నిలవాలని, నేటి పోటి ప్రపంచంలో వెలుబడుతున్న మార్కులకు అనుగుణంగా విద్యా విధానాన్ని మార్చాలని అంతే కాకుండా విద్యార్థులకు శిక్షణ కల్పించి ఇతర అంశాల పట్ల విస్తృత అవగాహన ఏర్పరిస్తే సమాజ అభివృద్ధిలో ముందుకు వెళ్తారని వారు పేర్కొన్నారు. లయన్ క్వెస్ట్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. లయన్ శివ ప్రసాద్, ప్రవీణ్ కుమార్, ఎన్‌వి రావు, జగదీశ్వర్, రమేష్, మనోహార చారి, పాఠశాలఅధ్యాపకులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్యేయం

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త. తెలంగాణలోని పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్యేయమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం నియోజక వర్గంలోని రామగుండం, పాలకుర్తి మండలాలకు చెందిన 27 మంది లబ్ధిదారులకు మంజూరైన 27,03,132 రూపాయల విలువజేసే కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్‌లను సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకం అందని గడప లేదని, అభివృద్ధి జరగని ప్రాంతం లేదని అన్నారు. సిఎం కెసిఆర్ పేదలను దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నారని, ఈ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కన్నూరి సతీష్ కుమార్, ఎన్.వి.రమణారెడ్డి, బొడ్డు రజిత రవీందర్, జనగామ కవిత సరోజిని, పెంట రాజేష్, బదావత్ శంకర్ నాయక్, ఎంపిటిసి రమేష్ గౌడ్, సర్పంచ్ సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు అడప శ్రీనివాస్, రమేష్, శ్రావణ్ గౌడ్, ఏలియా తదితరులున్నారు.



# కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సహాయం చేసిన జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన నరిగే అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం మృతుని కుటుంబాన్ని జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పొనగంటి రాము, గుత్తి ప్రతాప్, నీరటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం వర్తింపజేయాలి


**- ఇండ్లు, ఇంటి స్థలాలు, లేదా డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలి**

**- తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి**



పెద్దపల్లి, ప్రభాతవార్త. పెద్దపల్లి జిల్లాలో దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం వర్తింపజేయాలని, ఇళ్లు లేదా, ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయనకు వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లాలోని దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్‌కు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని దళిత జర్నలిస్టులకు కూడా అమలు చేయాలని విన్నవించారు. అదేవిధంగా ఇండ్లు లేదా ఇంటి స్థలాలను, డబుల్ బెడ్ రూం ఇండ్లను, అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా దళిత జర్నలిస్టులందరికీ ఇవ్వాలని కలెక్టర్‌కు విన్నవించారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం ప్రత్యేకంగా వర్తింపజేసేందుకు ఇళ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలనే విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు చేసేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో వివిధ పత్రికలు, టివి ఛానల్‌లో దళిత జర్నలిస్టులు ఏండ్ల తరబడి పని చేస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఒక్కో నియోజక వర్గంలో 20 నుంచి 30కి పైగా మంది దళిత జర్నలిస్టులు పని చేస్తూ ఆర్థిక స్తోమ లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని, ఇంటి స్థలాలు ఇవ్వాలని, లేక డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కన్నం చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కుమ్మరి ముఖేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గ మల్లేష , అధికార ప్రతినిధి బొంకూరి సోని బాబు, ఉపాధ్యక్షుడు కన్నూరి ఆంజనేయులు, కుకునపల్లి సహకుమార్, మోదుంపల్లి సాగర్, జిల్లా సహాయ కార్యదర్శులు బెజ్జల ప్రభాకర్, ఈదునూరి జైపాల్, కల్లెపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల శ్రీనివాస్, రాజ్‌కుమార్, దళిత జర్నలిస్టులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్ రావును సన్మానించిన జడ్పిటిసి



పెద్దపల్లి, ప్రభాతవార్త. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో గల కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ స్వగృహానికి సోమవారం వచ్చిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్ తానిపర్తి భాను ప్రసాద్ రావును సాదరంగా ఆహ్వానించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాకు చెందిన ఆయన శాసన మండలి చీఫ్ విప్‌గా నియమితులవడం మనందరికీ గర్వకారణమని, నియమించిన సిఎం కెసిఆర్‌కు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మొబైల్ పోతే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో లేదా మీ సేవా ద్వారా పిర్యాదు చేయండి

### లేదా మీ సేవా ద్వారా పిర్యాదు చేయండి,అత్యాధునిక టెక్నాలజీ సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫోన్ ఆచూకీ తెలుసుకోవడం చాలా సులభం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

సెకండ్ హాండ్ ఫోన్‌లు కొనే ముందు సిఈఐఆర్ అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎమ్ఈఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలిగ్రామీణ ప్రజలకు సైతం సిఈఐఆర్‌పై అవగాహన కల్పించాలిజగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్దొంగతనానికి లేదా పోయిన మొబైల్‌ని తిరిగి పొందడానికి సిఈఐఆర్ అప్లికేషన్ ఎంతో దోహదపడుతుందని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అన్ని పోలస్ స్టేషన్లో సిబ్బందికి,అధికారులకు సిఈఐఆర్ (సెంట్రల్ ఈక్వ్యూప్మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రర్) అప్లికేషన్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దొంగతనానికి లేదా ఫోన్‌లను వెతికి పెట్టడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుంది.అయితే కొత్తగా ప్రవేశ పెట్టిన ఈ సిఈఐఆర్ అనే అప్లికేషన్ ద్వారా ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా అట్టి ఫోన్‌లను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూతనిస్తుందని అన్నారు.మొబైల్ ఫోన్‌పోతే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో లేదా మీ సేవా ద్వారా పిర్యాదు చేయాలని సూచించారు.అదే విధంగా ఎవరై నా సెకండ్ హాండ్ ఫోన్‌లు కొనే ముందు అప్లికేషన్లో అట్టిఫోన్ యొక్క వివరాలను అనగా ఐఎమ్ఈఐ నంబర్లు




నమోదు చేసి చెక్ చేసు కోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అని అన్నారు.సిఈఐఆర్ అప్లికేషన్ గురించి పోలీసు అధికారులు సిబ్బంది గ్రామాల్లో, పట్టణాల్లో,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జగిత్యాల డిఎస్పీ ప్రకాష్,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు కానుకల పంపిణీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

*ఆలేరు, ఏప్రిల్ 17, ప్రభాతవార్త:*




ఆలేరు మండలంలోని పేద ముస్లింలకు పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ కానుకలను సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని వైఎస్ఎస్ గార్డెన్‌లో స్తానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లింలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పేద ముస్లింలకు కానుకలు పంపిణీ చేశారు. ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేషం, దాసి సంతోష్, ఎండీ ఫయాజ్, కుండే సంపత్, పత్తి వెంకటేష్, పూల శ్రవణ్, జల్లి నర్సింహులు, నాగరాజు, జింకల రామకృష్ణ, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుడిని కాదు ప్రజా సేవకుడిని: బీర్ల ఐలయ్య

### -యాదగిరిగుట్ట పట్టణంలో ప్రారంభమైన హాత్ సే హాత్ జోడో యాత్ర

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరిపల్లి బుడిగ జంగాల కాలనీ, యాదగిరిపల్లి ఎస్సీ కాలనీ, యాదగిరిపల్లిలో, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య చేపడుతున్న హాత్ సే హాత్ జోడో యాత్ర సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. బిఆర్ఎస్, బిజేపీ చేసిన మోసాలను ప్రజలకు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, హింస, మత ద్వేషంతో బీజేపీ దేశాన్ని చీల్చుతుంటే భారతావనిని ఐక్యం చేయాలానే సంకల్పంతో భారత్ జోడో యాత్ర పేరుతో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 135రోజులు, 14 రాష్ట్రాలు, 4088 కీలోమీటర్లు పాదయాత్రతో ప్రేమ, శాంతి, జాతి ఐక్యత అనే నినాదంతో సాగిన రాహుల్ గాంధీ యాత్రకు కొనసాగింపుగా పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాలతో ఆలేరు నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టిమని తెలిపారు. కేసీఆర్ రైతు రుణమాఫీ చేయపోవడంతో అప్పుల్లో అన్నదాతలు ఉన్నారని తెలిపారు. కేసీఆర్ రైతు



రుణమాఫీ చేయకపోవడంతో అప్పుల్లో అన్నదాతలు ఉన్నారని తెలిపారు. దళితులకు సీఎం మూడు ఎకరాల భూమి ఇస్తామని, 10లక్షల దళిత బంధు పేరుతో కేసీఆర్ మోసం చేసారని, ఇంటికో ఉద్యోగం పేరుతో దగా చేసి నిరుద్యోగ భృతి ఊసేలేదని అన్నారు. ధరణి పేరుతో రైతుల భూములను దోచుకున్నారని ఆరోపించారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెపిపనా హామీ మార్చిపోయారని, ఈ ప్రభుత్వం వచ్చాక కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ప్రజలందరినీ ఈ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. ఈ పాదయాత్రలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

*నాగారం 17 ప్రభాతవార్త*



నాగారం మండలంలోని యునైటెడ్ ఆఫ్ వారి సహకారంతో రూరల్ ఇన్సిట్యూట్ ఆఫ్ సెంటర్ ఫర్ ఎక్సలెంట్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో మహిళల 90 రోజుల శిక్షణ పూర్తి చేసిన అనంతరం సర్టిఫికెట్లు, మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ ముత్తయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుంతకండ్ల ముకుందారెడ్డి, నిర్వాహకులు మొగుల్ల అమరేందర్, రమేష్, మార్కెట్ డైరెక్టర్ మంచినీళ్ల మహేందర్, వేణుగోపాల్‌రెడ్డి, మల్లేష్, సాయి, యాదగిరి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి బలం

*రాజాపేట ప్రభాతవార్త:*

టిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తల బలగమే పార్టీకి బలమని, కేసీఆర్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోని సబండ వర్ణాల గోస తీర్చిన దేవుడు సీఎం కేసీఆర్ అని ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రాజాపేటలోని మీనాక్షి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆత్మీ సమ్మేళనంలో ఆమె పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతిపక్షాలకు పాలిటిక్స్ ఒక గేమ్ లాగా మారిందని కానీ టిఆర్ఎస్‌కు పాలిటిక్స్ ఒక టాస్క్ అని



తెలియజేశారు. దేశ ప్రజలకు అందం పెట్టే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగిందని, పంటల ఉత్పత్తిలో వృద్ధి సాధించిందని తెలియజేశారు. 2014లో వానాకాలం యాసంగి పంటల ఉత్పత్తిలో సాధించిన దానికంటే పది రెట్ల ఎక్కువ ఉత్పత్తిని తెలంగాణ రాష్ట్రం సాధిస్తుందని తెలిపారు. సంపదలను పెంచాలి, పెంచిన సంపదను పేదలకు పంచాలని కేసీఆర్ ప్రభుత్వం పని చేస్తుందని, కానీ బీజెపీ ప్రభుత్వం పేదలను దోచి ఆదానీ, అంబానీలకు దోచిపెడుతుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత రైతులకు 24 గంటల ఉచితకారంతో రైతుబంధు, కేసీఆర్ కిట్టు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబాకర్, దళిత బంధు, చేనేత గీత వృద్ధులకు, వితంతువులకు ఆసరా పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కి దక్కుతుందని పేర్కొన్నారు. రానున్న కాలంలో టిఆర్ఎస్ పార్టీ భారత దేశంలో మార్పుకు శ్రీకారం చుడుతుందని తెలియజశ్రారు. ప్రతి గడపగడపకు కేసీఆర్ ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన వారు లేరని తెలిపారు. నేడు రాష్ట్రంలో అన్ని రంగాలలో ఎంపిటిసి, జడ్పిటిసిలు స్థానిక ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కేసీఆర్‌కి దక్కిందని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో మిషన్ కాకతీయ ద్వారా 530 చెరువులకు మరమ్మతులు చేపట్టి గ్రౌండ్ వాటర్‌ను పెంచామని తెలిపారు. 27 చెక్ డ్యాములను ఏర్పాటు చేసామని, తద్వారా ఆలేరు ప్రాంతం సస్యశ్యామలం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేంద్ర రెడ్డి, యాదాద్రి భువనగిరి ఆత్మీయ సమ్మేళన ఇంచార్జ్ డాక్టర్ యాదవ రెడ్డి మాధవరెడ్డి, మండలపార్టీ డైరీ డైరెక్టర్లు ఆర్కాల గాల్‌రెడ్డి, చింతలపురి వెంకట్రాంరెడ్డి, జాలరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, ఎంపీపీ



గోపగాని బాలమణి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు సమితి అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, పిఏసీఎస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాకర్ల ఉపేందర్, మోత్కుపల్లి ప్రవీణ్, టిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్ సందుల భాస్కర్ గౌడ్, జెల్ల బిక్షపతి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, సట్టు తిరుమలేష, ఎర్రగోకుల జస్వంత్, రేగు సిద్ధులు, మోతపల్లి నవీన్ బిక్షపతి, ఎడ్ల బాలలక్ష్మి, కాలే సుమలత, పట్టణ అధ్యక్షులు బెదిదే వీరేశం తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలో ప్రధాన వీధుల గుండా భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గులాబీ తోరణాలు, ప్లెక్సీలతో రాజాపటే గులాబీమయంగా మారింది. స్వాగతం ఫెక్సీలు ఏర్పాటు చేసి, గొంగిడి దంపతులను ప్రత్యేక జ్ఞాపకాలతో సత్కరించారు. ఆత్మీయ సమ్మేళనంతో పండుగ వాతావరణం నెలకొంది, కార్యకర్తలలో, నాయకులలో నూతన ఉత్సహం నెలకొంది.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే దాసరి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండలంకేంద్రంలోని కెజీఎన్ ఫంక్షన్ హాల్‌లో ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ముస్లిం సోదర-సోదరీమణులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ రంజాన్ పండుగ యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీప నూనెటి సంపత్,జడ్పీటిసి మంగళ తిరుపతిరెడ్డి,రైతు సమితి మండలాధ్యక్షుడు నిదానపురం దేవయ్య,వైస్ ఎంపీపీ,జూకంటి శిరీష,మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య, పిఎసీఎస్ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు నూనెటి కుమార్,మండల కో ఆప్షన్ ఎండి ఇబ్రహీం,ప్రజా



ప్రతినిధులు,యువకులు,బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబాన్ని పరిమర్శించిన ఎమ్మెల్సీ

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలంలోని నారాయణపల్లి గ్రామంలో చింతిరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి వయసు 41 సంవత్సరాలు సాఫ్ట్వేర్ ఉద్యోగి హైదరాబాద్‌లోని తన నివాసంలో గుండెపోటు గురై మరణించగా వారి స్వగృహం అయినా నారాయణపల్లెలో తానుపర్తి భానుప్రసాద్‌రావు ప్రభుత్వ చీఫ్ విఫ్ విచ్చేసి వార సంతాపాన్ని తెలియజేశారు. వారి కుమారుడు సతీమణి తల్లి తమ్ముని‌తో ధైర్యాన్ని ఇచ్చి ఏదైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకురాండి నేను మీకు అండగా ఉంటానని వారి సానుభూతిని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో నారాయణపల్లె గ్రామ సర్పంచ్ మాడ కొండల్‌రెడ్డి పెద్దల ఐలయ్య,గోపిచంద్‌రెడ్డి, మండలంలోని మిగతా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి,ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జడ్పీ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాయనర్స్,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు కొత్తిరెడ్డి,శరత్‌రెడ్డి,గ్రామశాఖ టిఆర్ఎస్ అధ్యక్షులు చింతరెడ్డి తిరుపతిరెడ్డి,మండల అధ్యక్షులు బైరెడ్డి రామిరెడ్డి,టిఆర్ఎస్ జిల్లా నాయకులు కొక్కిరాల మహేశ్వరరావు,ఉద్ది ప్రసాదరావు,కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి,తానిపర్తి



సుధాకర్‌రావు,బుద్దినేని చక్రదర్,వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్,మండల కో ఆప్షన్ ఎండి ఖలీల్,మండల నాయకులు కొత్తిరెడ్డి, శాంతరెడ్డి, మల్లారెడ్డి, రాజిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, శంకరయ్య, లక్ష్మారెడ్డి,సంపత్‌రెడ్డి,బోర్ల సత్యం,గజ్జల తిరుపతి,వేణుమాధవ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్‌పూర్ సర్పంచ్ ఆర్షణపల్లి వెంకటేశ్వరావుకు జాతీయ అవార్డు

ఎలిగేడు,ప్రభావార్త :

న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జాతీయ పంచాయతీ అవార్డు లలో భాగంగా ఎలిగేడ్ మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో జాతీయ స్థాయిలో 3వ స్థానంలో నిలిచి భారత రాష్ట్రపతి గౌరవ శ్రీమతి ద్రౌపది ముర్ము,కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్ వారి చేతుల మీదుగా సుల్తాన్‌పూర్ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు,పంచాయతీ కార్యదర్శి వినోద్ కృష్ణ,షీల్డ్ అవార్డు,ప్రశాంసా పత్రం,50 లక్షల రూపాయల క్యాష్ అవార్డు స్వీకరించడం జరిగింది,ఇట్టి అవార్డుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్,సుల్తానియా,కమిషనర్ హన్మంత రావు,డిప్యూటి కమిషనర్‌లు,పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్




కుమార్‌దీపక్,జిల్లా పంచాయతీ అధికారి వి.చంద్రమౌళి,మండల పంచాయతీ అధికారి వెన్నపురెడ్డి,అనిల్‌రెడ్డి,పంచాయతీ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్(ఎస్‌పిఎం) రాజయ్య, పంచాయతీ ఆపరేటర్ సుంక శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## ఆకాల వడగండ్ల వర్షాలతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :

రాష్ట్రం వ్యాప్తంగా వడగండ్ల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను గుర్తుంచి ఎకరానికి 10వేల రూపాయలు ఇచ్చి ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం,కరీంనగర్ జిల్లాల పర్యాటనలో చెప్పి ప్రభుత్వం నుండి 250 కోట్ల బడ్జెట్ విడుదల చేస్తున్నానని చెప్పి నెలరోజులు గడుస్తున్నా ఇప్పటివరకు నష్టపోయిన రైతులను ఆదుకోలేదు కేసీఆర్ రైతులను అనేకసార్లు మభ్య పెడుతూ మోసం చేస్తున్నారూ రైతురుణమాఫీ,పంటలకు ఉచిత ఎరువులు,మద్దతు ధరలు,పంటబీమా,వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలపెట్టుకోలేదని రైతులు అప్పులపాలై ఆర్థికంగా నష్టపోయి కుటుంబ పోషన భారంతో దిగులు చెంది అనేకమంది ఆత్మహత్య చేసుకుంటున్నారు. దేశంలోనే రైతులను ఆదుకునేది తెలంగాణ ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్ రైతురుణమాఫి ఎందుకు చేస్తాలేవో రైతులకు చెప్పాలని వెంటనే రైతులను ఇచ్చిన హామీలను నెరవేర్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కాంపెల్లి బాబు,జిల్లా కార్యవర్గ సభ్యుడు కోదూరి చంద్రమౌళి,నియోజకవర్గ కార్యదర్శి మారం సతీష్‌యాదవ్,మండల అధ్యక్షుడు బసంపెల్లి నగేష్,మండల ఉపాధ్యక్షుడు ముత్యం రంజిత్,ముదిరాజ్ మండల ప్రధానకార్యదర్శి,రాసురి శేఖర్,నాయకులు అల్లి రమేష్‌పురేళ్ల నరేష్‌గౌడ్,దుబాసి తిరుపతి,గోదారి శ్రీనివాస్,ఇరుగురాల సాగర్ ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు



చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తూముల మమత ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ సమక్షంలో సోమవారం రోజున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. మమత మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దిన దినాభివృద్ధి చెందుతుందన్నారు. వీరితో బాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో సీనియర్ నాయకులు నర్సయ్య, హైకోర్టు అడ్వోకేట్ ఝాన్సీ చౌదరిలు ఉన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్‌గా దేశవ్యాప్తంగా అతి పెద్ద పార్టీగా మారబోతుందని, భవిష్యత్ ఎన్నికల్లో సునామీ సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గీకురు రవీందర్, పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, రైసస మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, నాయకులు ఎస్ కే సిరాజ్, బెజ్జంకి రాంబాబు, రామోజు కృష్ణమాచారి, ఆకుల మొగిలి, తోట సతీష్, చింతపూల అంజనేయులు, కొత్త కైలాసం, వంతడ్పుల దిలీప్ కుమార్, చింతపూల శ్యామల, చెల్పూరి విష్ణమాచారి, అందె పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరసన

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు సోమవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరసన తెలిపారు. నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతున్నాట్లు వారు పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ వార్షికోత్సవం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని విజయపురి కాలనీ-2 అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ వార్షికోత్సవం నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో సిడిపివో వీరలక్ష్మి మాట్లాడుతూ 6 ఏళ్లలోపు పిల్లలకు ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అంగన్వాడీ కేంద్రంలో అందించడం జరుగుతుందని తెలిపారు. తల్లులకు అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పూర్వ ప్రాథమిక విద్య గురించి తెలియజేశారు. అంగన్వాడీ పిల్లలకు అసెస్మెంట్ కార్డ్స్‌ను అందించారు. అదేవిధంగా మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలతో ప్రార్థన,మంచి అలవాట్లు,కథలు,పాటలు,ఆటలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎల్.రాణి బ్లాక్ కో ఆర్డినేటర్ శ్రీధర్,అంగన్వాడీ టీచర్ అరుణ,ఆయా,తల్లులు పాల్గొన్నారు.

## కేసులను చేధించడంలో సిసి కెమరాలు దోహదం

పాలకుర్తి, ప్రభాతవార్త.



నేరాలకు సంబంధించిన కేసులను చేధించడంలో సిసి కెమరాలు దోహదం పడుతాయని బసంతనగర్ పోలీసులు అన్నారు. బసంతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో పాలకుర్తి మండలంలోని ముంజంపల్లి గ్రామంలో రెండు కమ్యూనిటీ సిసి కెమరాలను, అదేవిధంగా మారేడుపల్లిలో రెండు, జయ్యారంలో రెండు, గుడిపల్లిలో రెండు చొప్పున ప్రజల సహకారంతో సోమవారం ఏర్పాటు చేశారు. నేరం జరిగినప్పుడు సిసి కెమరాల ద్వారా నిందితులను గుర్తించేందుకు అవకాశం ఉంటుందని, తద్వారా నేరాలు కొంత తగ్గు ముఖం పడుతాయని అన్నారు.

# గంభీరావుపేటకు డిడి యుపి ఎస్పిపి పురస్కారం

- కేంద్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్ చేతుల మీదుగా బహూకరణ
- రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సమక్షంలో పురస్కారం స్వీకరించిన గంభీరావుపేట సర్పంచ్, కార్యదర్శి



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** జాతీయ పంచాయతీ పురస్కారాల ప్రధానోత్సవంలో భాగంగా కేంద్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు పంచాయతీ కార్యదర్శి మజీద్‌లు పురస్కారాన్ని అందుకున్నారు. సోమవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షతన జరిగింది. ఇందులో భాగంగా స్వయం సమృద్ధి మౌలిక వసతులు కలిగిన గ్రామ పంచాయతీల విభాగంలో జిల్లాలోని గంభీరావుపేట గ్రామపంచాయతీ దేశంలోనే మూడో స్థానంలో నిలిచి అవార్డు కైవసం చేసుకుంది. షీల్డు, ప్రశంస పత్రంతో పాటు రూ.50 లక్షల నగదును రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో కేంద్ర మంత్రి గంభీరావుపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు పంచాయతీ కార్యదర్శి మజీద్‌లకు అందజేశారు. అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్‌లు పాల్గొన్నారు.

# సివి రామన్ నేషనల్ టాలెంట్ టెస్ట్‌లో మొదటి ర్యాంకు సాధించిన జ్ఞానదీప్ విద్యార్థిని

- భారత ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా అవార్డు బహూకరణ
- రాష్ట్రస్థాయి సివి రామన్ టాలెంట్ పరీక్షలో 9 మంది విద్యార్థులకు అవార్డులు




**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జ్ఞానదీప్ హైస్కూల్‌కు చెందిన పదిమంది విద్యార్థులు సివి రామన్ నేషనల్ టాలెంట్ పరీక్షలో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఆదివారం రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి రమణ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. మొదటి ర్యాంకు సాధించిన ఎండి అలీనా మహారాజ్ విద్యార్థికి 5 వేల రూపాయల చెక్కును, అవార్డును అందజేశారు. రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో మొదటి రెండవ ర్యాంకులు సాధించిన ఎండీ నిఖ్రత్ ఫాతిమా, అశ్విత్, శ్రేయన్‌రెడ్డి, కె.రిత్విక్, పి.సాయి ప్రణీత్, ఎ.అనిరుద్, సిహెచ్.శ్రీశాంక్‌రెడ్డి, బి.కార్తీక్‌లను అవార్డులు అందజేసి అభినందించారు. అనంతరం రాష్ట్రస్థాయిలో విద్యార్థులను ఆణిముత్యాలుగా తయారు చేస్తున్న జ్ఞానదీప్ హైస్కూల్ కరస్పాండెంట్ మిట్టపల్లి లక్ష్మీనారాయణను భారత ప్రధాన న్యాయమూర్తి రమణ అభినందిస్తూ బెస్ట్ ఎడ్యూకేషనల్ ఇన్స్టిట్యూట్‌గా అవార్డును అందజేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి రమణ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఒలింపియాడ్, ఐఐటి, జేఈఈ నీట్ తరగతులు నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రిన్సీ జార్జ్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మానసిక సమస్యలతో బాధపడేవారికి కౌన్సిలింగ్ ఇచ్చేలా చర్యలు

- త్వరలోనే టోల్ ఫ్రీ నెంబర్ సేవలు ప్రారంభం
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 17, ప్రభాతవార్త :** మానసిక సమస్యలతో బాదపడేవారు ఒత్తిడికి లోనవకుండ, ధైర్యం కల్పించేందుకు జిల్లా స్థాయిలో కౌన్సిలింగ్ ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మెంటల్ హెల్త్ కౌన్సిలింగ్, టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటుపై వైద్యారోగ్య శాఖ అధికారులు, సైకాలజిస్టులు, కౌన్సిలర్‌లతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా ఏదైనా సమస్య కారణంగా మానసికంగా బాదపడుతుంటే వారికి ధైర్యం కల్పించేందుకు జిల్లా స్థాయిలో మెంటల్ హెల్త్ కౌన్సిలింగ్ ద్వారా టోల్ ఫ్రీ సేవలు అందించనున్నట్లు తెలిపారు. ప్రతి దానికి చావు మాత్రమే పరిష్కారం కాదని ఈ విషయాన్ని ప్రత్యేకంగా తెలియజెప్పడమే దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. త్వరలోనే దీనికి సంబందించి టోల్ ఫ్రీ సేవలను ప్రారంబించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎవరైనా ఏదైనా సమస్యతో బాదపడుతూ ఉంటే మానసికంగా కృంగిపోకుండా, ధైర్యం కోల్పోకుండా కౌన్సిలింగ్ అందించేందుకు సైకాలజిస్టులు, కౌన్సిలర్‌లు ఫోన్ ద్వారా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ వస్తే వెంటనే డ్యూటీలో ఉన్న సైకాలజిస్టులు, కౌన్సిలర్‌లు స్పందించి బాదితులకు మానసిక ధైర్యం, భరోసా కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మహేష్‌రావు, సైకాలజిస్టులు పున్నం చందర్, నయిమా, సతీష్, కైన్సిలర్లు శ్రీకాంత్, రేణుక, గంగయ్యలున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలోని సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన పిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 23 పిర్యాదులు, వినతులు వచ్చాయి. కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.




# టీఎస్‌పాస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్ ఆర్.వి.కర్ణన్





**కరీంనగర్ ప్రభాతవార్త** టిఎస్ఐ పాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ డిఐసిసి/డిఎలోసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 19 ఫిబ్రవరి 2023 నుండి 15 ఏప్రిల్ 2023 వరకు టీఎస్ ఐపాస్ పోర్టల్‌లో 62 మత్తుల కోసం 29 యూనిట్లు సుమారు రూ.19.24 కోట్లతో యూనిట్లకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించాలని తెలిపారు. ఏడి మైన్స్ కాలుష్య నియంత్రణ మండలి సైంటిస్ట్, ఐపీఓలు పరిశ్రమలను పరిశీలించాలన్నారు. టీఎస్ ఐపాస్‌లో దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్ అన్నింటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రధానమంత్రి ఉపాధి హామీ కల్పనా పథకం సమీక్ష సమావేశంలో ఈ సంవత్సరం వచ్చిన అప్లికేషన్లు వాటికి సంబంధించిన రుణాల మంజూరుపై కలెక్టర్ సమీక్షించారు. బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లు, తిరస్కరణ గురైన అప్లికేషన్లపై లీడ్ డిస్టిక్ మేనేజర్ సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్‌కుమార్, జిల్లా లీడ్ డిస్టిక్ మేనేజర్ ఆంజనేయులు, నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ వెంకటరాంబాబు, ఐపీఓ మధులత, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు దైనందిన జీవనంలో క్రీడలు అవసరం

- రామగుండం సిపి రెమా రాజేశ్వరీ - రామగుండం కమీషనరేట్ పోలీసులకు క్రీడలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** నిత్యం శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వర్తిస్తూ శారీరకంగా, మానసికంగా ఒత్తిళ్లకు గురయ్యే పోలీసులకు దైనందిన జీవనంలో క్రీడలు అవసరమని రామగుండం సిపి రెమా రాజేశ్వరీ అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రు మైదానంలో సోమవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథులుగా రామగుండం సిపి రెమా రాజేశ్వరీ, మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్, పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర కేకన్ రాంనాథ్ హాజరై శాంతి కపోతాలను, బెలూన్స్‌ను ఎగురవేశారు. అనంతరం పోలీస్ సిబ్బంది ఒలంపిక్ కాగడ చేతభూని క్రీడా జ్యోతిని తీసుకొని పరేడ్ గ్రౌండ్ చుట్టూ రన్ చేశారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. తరువాత లాంఛనంగా క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి రెమా రాజేశ్వరీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రారంభమై ఆరు సంవత్సరాల కాలంలో మొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ స్పోర్ట్స్ గురించి చెప్పగానే ఇంత తక్కువ సమయంలో ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన డిసిపి, ఎసిపిలను సిపి అభినందించారు. డిసిపిలు మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, గెలుపోటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదని అన్నారు. ఈ పోటీలు మూడు రోజుల పాటు పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల, కమీషనరేట్ ఆర్మడ్ రిజర్వుడ్, అలైడ్ వింగ్స్ సిబ్బంది జట్ల మధ్య క్రికెట్, షటిల్, బ్యాట్మెంటన్, వాలీబాల్, బాస్కెట్ బాల్, కబడ్డీ, తగ్గాఫర్, హైజంప్, లాంగ్ జంప్, షాట్ ఫుట్, డిస్కస్ త్రో, జవలిన్, అథ్లెటిక్స్ క్రీడలు జరుగనున్నాయి. అన్ని ఆటలను అందరూ చక్కగా సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి గిరి ప్రసాద్, పెద్దపల్లి ఎసిపి మహేష్, జైపూర్ ఎసిపి నరేందర్, మంచిర్యాల ఎసిపి తిరుపతి రెడ్డి, స్పెషల్ బ్రాంచి ఎసిపి మోహన్, సీసిఎస్ ఎసిపిలు వెంకటేశ్వర్లు, ఉపేందర్, ట్రాఫిక్ ఎసిపి బాలరాజ్, ఎఆర్ ఎసిపిలు సుందర్ రావు, మల్లికార్జున్, పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల సిఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

